తీన్మార్
తెలుగు దినపత్రిక

## విద్యుత్ భారాలు-కేంద్ర ప్రభుత్వ విధానాలు

విద్యుత్ రంగంలో 1990 దశకంలో ప్రారంభించిన సంస్కరణలు అనేక మార్పులు, చేర్పులకు గురౌతూ వస్తున్నాయి. ఆ సంస్కరణలకు ప్రేరేపించినవారు వాటికి మద్దతు ఇస్తున్నారు. ప్రజలపై విద్యుత్ చార్జీల భారాలు వివిధ రూపాలలో పెరుగుతూనే ఉన్నాయి. ప్రభుత్వరంగ విద్యుత్ సంస్థలు ముఖ్యంగా విద్యుత్ పంపిణీ సంస్థలు (డిస్కంలు) నష్టాలపాలవుతున్నాయి. విద్యుత్ రంగంలోకి ప్రైవేటు పెట్టుబడిదారులు పెద్దఎత్తున చొరబడటానికి, క్రమేణా విద్యుత్ రంగ ప్రైవేటీకరణకు ఈ విధానాలు దారితీస్తున్నాయి. ఇందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధానాలు ప్రధాన కారణం. ప్రభుత్వరంగ విద్యుత్ సంస్థల నిర్వహణలో లోపాలు, లోటుపాట్లు కొంతవరకు కారణమౌతున్నాయి. విద్యుత్ రంగ వ్యవహారాలను నియంత్రించేందుకు ఉద్దేశించిన నియంత్రణ కమిషన్లు, ట్రిబ్యునళ్లు వాటికి ఉన్న పరిమితులు, బలహీనతల రీత్యా ప్రభుత్వాల విధానాల పరిధికి లోబడి నియంత్రణ ప్రక్రియను చేపడుతున్న రీత్యా వినియోగదారుల విశాల ప్రయోజనాలను పరిరక్షించటంలో వాటి పాత్ర అతి పరిమితంగా ఉంది. చాలావరకు వాటి పాత్ర ప్రభుత్వాల నిర్ణయాలకనుగుణంగా తీసుకుంటున్న చర్యల క్రమబద్ధీకరణగా మారింది. రాజ్యంలోని అధికార అంగాలన్నీ పాలక వర్గాల ప్రయోజనాల కోసమే పనిచేస్తాయన్న లెనిన్ ఉద్ఘాటన లోని అనుభవసారం, వాస్తవికత ప్రతినిత్యం విద్యుత్ రంగంతో సహా వివిధ రంగాలలో ప్రస్ఫుటమౌతున్నది. అధికారంలోఉన్న వారికితోడు నయా-ఉదారవాద విధానాలకు, కార్పొరేట్ రంగ ప్రయోజనాలకు మద్దతుదార్లుగా వ్యవహరిస్తున్న మేధావులు, నిపుణులు, పాలకవర్గ మీడియా నిజాయితీ లేకుండా విశాల ప్రజాప్రయోజనాన్ని పట్టించుకోకుండా చేస్తున్న ఏకపక్ష ప్రచారం ప్రజలను మభ్యపెట్టడానికి దారితీస్తున్నది. విద్యుత్ చార్జీలను పెంచక తప్పదని, సామాన్య ప్రజానీకానికి ఇస్తున్న కొద్దిపాటి సబ్సిడీలను వ్యతిరేకిస్తూ అవే సమస్యలకు కారణమన్న రీతిలో ఊదరగొట్టుడు ప్రచారం చేసేవారు అలాంటి పరిస్థితికి దారితీస్తున్న ప్రభుత్వాల విధానాలను, చట్టాలను, నిర్ణయాలను, ఆచరణను ప్రశ్నించరు. వాటికి ప్రజానుకూల ప్రత్యామ్నాయాలను సూచించే ప్రయత్నం చేయరు. మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న, రాష్ట్రాలపై రుద్దుతున్న విధానాల సారాంశం కాకులను కొట్టి గద్దలకు వేయటమే. ప్రజలపై విపరీత భారాలను మోపుతూ, కార్పొరేట్ సంస్థల పబ్బం గడపటం తమ పబ్బం గడుపుకోవటం పాలకవర్గ నేతలకు నిత్యకృత్యంగా మారింది. ఫెడరల్ వ్యవస్థ స్ఫూర్తిని హరిస్తూ, రాష్ట్రాల హక్కులను, అధికారాలను కబళిస్తూ, మోడీ ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరిస్తున్నది.కేంద్ర ప్రభుత్వ విద్యుత్ విధానాలు, చట్టాలు, ఆదేశాల ప్రకారం ప్రైవేటు విద్యుత్ ప్రాజెక్టులకు అనుమతులనిచ్చి, విద్యుత్ కొనుగోలు ఒప్పందాలను (పిపిఎ) చేసుకొంటున్న తీరు, అధిక పెట్టుబడి వ్యయం మోసాలు, లోపభూయిష్ట నిబంధనలు వినియోగదారులపై నివారించదగిన వేల కోట్ల రూపాయల భారాలను దీర్ఘకాలికంగా మోపటానికి దారితీస్తాయి. దేశంలోను, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో, ఆ తరువాత ఉభయ తెలుగు రాష్ట్రాల్లోను ఈ చేదు అనుభవాల పరంపర కొనసాగుతూనే ఉంది. ప్రభుత్వాలు మారుతున్నా ఈ నష్టదాయక విధానాలు కొనసాగుతూనే ఉన్నాయి. నియంత్రణ కమిషన్ల రెగ్యులేషన్లు, ఉత్తర్వులు కూడా అనేక సందర్భాలలో అందుకు వీలు కల్పించేవిగా ఉన్నాయి. పార్టీలు వేరైనా, కొనసాగుతున్న ఈ ధోరణి పాలక వర్గాల వర్గస్వభావం కొంత హెచ్చుతగ్గులతో ఒకటేనని నిర్ధారిస్తున్నది. ఆ పార్టీలు పరస్పరం తీవ్ర విమర్శలు, నిందారోపణలు చేసుకుంటున్నా, ప్రజానుకూల ప్రత్యామ్నాయాలు సూచించవు. డిస్కంలు వినియోగదారులకు విద్యుత్ సరఫరా చేసేందుకు అయ్యే మొత్తం ఖర్చులో దాదాపు 75 నుంచి 80 శాతం వరకు విద్యుత్ కొనుగోలు వ్యయమే. ఈ వ్యయం పెరుగుదలకు కేంద్ర ప్రభుత్వ విధానాలు ప్రధానంగా కారణమౌతున్నాయి. విద్యుత్ ఉత్పత్తికి వినియోగించే ఇంధనాలకయ్యే వ్యయం గణనీయంగా ఉంటుంది. ఈ వ్యయం పెరుగుదలని బట్టి అస్థిర చార్జీలు ఎప్పటికప్పుడు పెరుగుతున్నాయి. బొగ్గు, సహజ వాయువు వంటి ఇంధనాల ధరలను వాటి ఉత్పత్తి వ్యయం, న్యాయమైన లాభం ఆధారంగా నిర్ణయించాలి. కానీ, కేంద్ర నిర్హేతుక విధానాల వల్ల వాటి ధరలు చాలా అధికంగా ఉంటున్నాయి. ఈ ఇంధనాలను ఉత్పత్తి చేసి, విక్రయిస్తున్న సంస్థలకు వస్తున్న అధిక లాభాలు, ప్రభుత్వ రంగ సంస్థలు కేంద్రానికి చెల్లిస్తున్న డివిడెండ్ల భారీ మొత్తాలు దీనిని నిర్ధారిస్తున్నాయి.ఆంధ్రప్రదేశ్‌లో నెలకొల్పిన నాలుగు గ్యాస్ ఆధారిత ప్రైవేట్ విద్యుత్ ప్రాజెక్టులకు రిలయన్స్ సంస్థ కెజి బేసిన్ నుండి సహజ వాయువు సరఫరా నిలిపివేసింది. దీనితో అవి 2013 మార్చి నుంచి మూతబడ్డాయి. విద్యుత్ ఉత్పత్తి చేయకపోయినా డిస్కంలు ఈ ప్రాజెక్టులకు స్థిర చార్జీలను చెల్లించాలన్న వివాదాలు అనేక సంవత్సరాలుగా కొనసాగుతూ చివరకు సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉన్నాయి. ఈ ప్రాజెక్టులలో ఉభయ తెలుగు రాష్ట్రాల డిస్కంలకు పిపిఎల ప్రకారం వాటాలున్నాయి. రిలయన్స్ సంస్థ కేజి బేసిన్‌లో సహజవాయువు ఉత్పత్తిని ప్రారంభించినా, కేంద్రం చేసిన కేటాయింపుల మేరకు ఈ ప్రాజెక్టులకు దానిని సరఫరా చేయాలని రిలయన్స్‌ను ఆదేశించకుండా స్వేచ్ఛా మార్కెట్‌లో వేలం ద్వారా విక్రయించుకునేందుకు మోడీ ప్రభుత్వం రిలయన్స్ సంస్థకు వీలు కల్పించింది. అనగా చట్టబద్ధమైన నల్లబజారు వ్యాపారానికి, విపరీత లాభార్జనకు వీలు కల్పించింది. ఆ పద్ధతిలో సహజ వాయువును కొని విద్యుత్ ఉత్పత్తి చేస్తే, విద్యుత్ కొనుగోలుకు విపరీతమైన ధరలను చెల్లించాల్సి వస్తుంది. జివికె నుంచి ఆంధ్రప్రదేశ్ డిస్కంలు కొనుగోలు చేసిన గ్యాస్ ఆధారిత విద్యుత్ యూనిట్ పరిస్థితి కూడా గ్యాస్ ధర విపరీతంగా పెరగడంతో ఉత్పత్తి చేయలేక అలాగే ఉంది. కెజి బేసిన్‌లో ప్రభుత్వ రంగ సంస్థ ఒఎన్‌జిసి గ్యాస్ ఉత్పత్తి పెంచడానికి కేంద్రం అనుమతించడంలేదు. మరోవైపున ఒఎన్‌జిసి బావుల నుండి రిలయన్స్ దాదాపు రూ.30,000 కోట్ల విలువైన గ్యాస్‌ను అక్రమంగా తీసుకున్నట్లు డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ హైడ్రోకార్బన్స్ (డిజిహెచ్) నిర్ధారించింది.బొగ్గు ఆధారిత థర్మల్ విద్యుత్ వ్యయం విపరీతంగా పెరగడానికి కేంద్రం విధిస్తున్న రకరకాల పన్నులు మరో కారణం. బొగ్గు మూలధరపై రాయల్టీ 14 శాతం, జిఎస్‌టి 5 శాతం, గ్రీన్ ఎనర్జీ సెస్ టన్నుకు రూ.400,

# భువనగిరిలో జరిగే ప్రజా ఆశీర్వాద సభకు సీఎం కేసీఆర్

**- వలిగొండ మండల ముఖ్య నాయకుల మరియు కార్యకర్తల సమావేశం**






వలిగొండ, అక్టోబర్ 12(తీన్మార్ న్యూస్): బిఆర్ఎస్ పార్టీ వలిగొండ మండల ముఖ్య నాయకుల మరియు కార్యకర్తల సమావేశాన్ని స్థానిక వలిగొండ పట్టణంలోని దేవిశ్రీ గార్డెన్స్ లో జిల్లా పార్టీ అధ్యక్షులు కంచర్ల రామకృష్ణా రెడ్డితో కలిసి భువనగిరి శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాబోయే అసెంబ్లీ సాధారణ ఎన్నికల్లో భువనగిరి నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి మరియు రాష్ట్రంలో సీఎం కేసీఆర్ సంక్షేమ పథకాలు ప్రతీ ఒక్క ఓటరుకు తెలియజేసి ముఖ్యంగా గ్రామ గ్రామాల్లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పనిచేసి, ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించి ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి ఓటర్ల తో చర్చించి మళ్ళీ భువనగిరి ఖిల్లా పై అత్యధిక మెజారిటీ తో గులాబీ జెండా ఎగురవేసి ముఖ్యమంత్రి కి కానుకగా ఇవ్వాలన్నారు. ఈనెల 16 న భువనగిరి పట్టణంలో సీఎం కేసీఆర్ అధ్యక్షతన నిర్వహించే ప్రజాశీర్వద సభకి వలిగొండ మండలం నుండి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

# మేడ్చల్ లో తీన్మార్ మల్లన్నను భారీ మేజార్టీతో గెలిపించాలి

**- 119 అసెంబ్లీ స్థానాల్లో పోటీ చేయనున్న తీన్మార్ మల్లన్న టీమ్**

**- అచ్చునూరి కిషన్ తీన్మార్ మల్లన్న టీమ్ రాష్ట్ర కమిటీ సభ్యుడు, ములుగు జిల్లా ఇంఛార్జీ**

ములుగు, అక్టోబర్ 12 (తీన్మార్ న్యూస్): ములుగు జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అచ్చునూరి కిషన్ పాల్గొని మాట్లాడుతు రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో మేడ్చల్ నియోజకవర్గంలో ప్రజా గొంతుక తీన్మార్ మల్లన్నను అత్యధిక మేజార్టీతో గెలిపించి, కేసీఆర్ నియంత పాలన నుంచి ప్రజలకు విముక్తి కలిగించాలని, పేద ప్రజల అభివృద్ధే లక్ష్యంగా ఉచిత విద్య, వైద్యం, సత్వర న్యాయం, రైట్ టు రికాల్ యే ఏకైక లక్ష్యంగా తీన్మార్ మల్లన్న, టీమ్ నిరంతరం కృషి చేస్తుందని, అవినీతి నిర్మూలన కోసం పనిచేస్తు, తెలంగాణ అమరవీరుల కలలు సాకారం చేసే దిశగా, సామాన్య ప్రజల అభివృద్ధే ధ్యేయంగా నిరంతరం ప్రజా సంక్షేమాన్ని కాంక్షిస్తూ తీన్మార్ మల్లన్న, టీమ్ పని చేస్తుందని, ప్రజాస్వామ్య బద్ధంగా ప్రజలకు అండగా ఉంటామని హామీ ఇస్తున్నామన్నారు. తీన్మార్ మల్లన్న టీమ్ 119 అసెంబ్లీ స్థానాల్లో అభ్యర్థులను బరిలో నిలిపి, కేసీఆర్ నియంత పాలనను అంతం చేసేంతవరకు నిద్రపోయే ప్రసక్తే లేదని తెలంగాణ నాలుగున్నర కోట్ల ప్రజలకు తెలియపరుస్తూ, బిఆర్ఎస్ పార్టీని హెచ్చరిస్తున్నామన్నారు. బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల్లో ఎన్ని మాయ మాటలు, ప్రలోభాలు పెట్టినా ప్రజలు మోసపోకుండా నిరంతరం ప్రజల అభివృద్ధి కోసం గొంతెత్తి




మాట్లాడే తీన్మార్ మల్లన్న, టీమ్ ను ఆశీర్వదించి రానున్న ఎన్నికల్లో భారీ మేజార్టీతో గెలిపించి, కేసీఆర్ కుటుంబాన్ని ఫాంహౌస్ కి పరిమితం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తీన్మార్ మల్లన్న టీమ్ జిల్లా కమిటీ సభ్యుడు మాలోత్ శివ, సింగ్ రవి, క్యాతరాఖి సురేష్, శ్రీనివాస్, వెంకట్, దిలిప్, నగేష్, రమణ్ తదితరులు పాల్గొన్నారు.

# నా దేశం - నా హక్కు

**- సమాచార హక్కు ఆవిర్భావ దినోత్సవం శుభాకాంక్షలు**

**- జిల్లా కో- ఆర్డినేషన్ కమిటీ సభ్యులు కొడారి వెంకటేష్**

భువనగిరి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 12(తీన్మార్ న్యూస్): భారతదేశంలోని ప్రజలు కోరితే ఏ ప్రభుత్వ అధికారి అయినా కోరిన సమాచారం ఇవ్వాలని చెప్పే చట్టమే "సమాచార హక్కు చట్టం బి2005 "అని యాదాద్రి భువనగిరి జిల్లా సమాచార హక్కు చట్టం కో- ఆర్డినేషన్ కమిటీ సభ్యులు కొడారి వెంకటేష్ అన్నారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం వచ్చి 18 సంవత్సరాలు గడిచినా ప్రజలకు ఈ చట్టం పై కనీస అవగాహన లేకపోవడం విచారకరమని ఆయన అన్నారు. ఈ చట్టంలో సెక్షన్ 6(1) ప్రకారం సమాచారం కోరే హక్కు ప్రతి పౌరునికి ఉందన్నారు. సెక్షన్ 4 (1) (బి) ప్రకారం ప్రతి ప్రభుత్వ ఉద్యోగి నెలవారి జీతభత్యాలు కోరిన ప్రజలకు తెలియజేయాల్సిన భాధ్యత అధికారులకు ఉందని ఆయన అన్నారు. సెక్షన్ 6 (2) ప్రకారం సమాచారం కోరిన వ్యక్తిని సమాచారం మీకు ఎందుకు అని అడిగే హక్కు అధికారులకు లేదని ఆయన అన్నారు. సెక్షన్ 2(జె)(1) ప్రకారం ప్రభుత్వ రికార్డులను తనిఖీ చేసే అధికారం పౌరులకు ఉందని ఆయన తెలిపారు. సెక్షన్ 7(6) ప్రకారం నెల రోజుల గడిచిన సమాచారం ను ఉచితంగా ఇవ్వాలని చట్టం చెబుతోందని ఆయన అన్నారు. సెక్షన్ 19(8)(బి) ప్రకారం దరఖాస్తు దారులు నష్టపరిహారం పొందే హక్కు చట్టం కల్పించిందని ఆయన అన్నారు. సమాచార హక్కు చట్టం ప్రజలకు వజ్రాయుధం తో సమానమని,ఈ చట్టం పై అవగాహన పెంచుకొని హక్కులు సాధించుకోవాలి ఆయన కోరారు. సమాచార హక్కు చట్టం ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రజలకు, ప్రభుత్వ అధికారులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు.



# గ్యారెజీ ఉద్యోగుల శిక్షణ

**- పాల్గొన్న యాదగిరిగుట్ట డిపో సిబ్బంది**




భువనగిరి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 12(తీన్మార్ న్యూస్): నల్లగొండ రిజియన్ డిపోలో ఈరోజు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఎండీ.సజ్జనార్ ఆదేశానుసారం ఏర్పాటు చేసిన ఏప్రిల్ -అక్టోబర్ ఛాలెంజ్ ఫర్ ట్రయినింగ్ సందర్భంగా ఈరోజు డిప్యూటీ అర్ఎం.శివశంకర్ యాదగిరిగుట్ట డిపో మేనేజర్ శ్రీనివాస్ ఈ సందర్భంగా మాట్లాడుతూ టీస్ ఆర్టీసి గురించి 2019 లో కరోనా వలన చాలా నష్టాల్లో సంస్థ చాలా లాస్ లోకి వచ్చింది కానీ ఎండీ.సజ్జనార్ సంస్థలోకి వచ్చిన సందర్భంగా సార్ సంస్థ గురించి లోతుగా అలోచించి సంస్థలో ఉన్న అన్ని కేటగిరి సిబ్బందికి ట్రయినింగ్ ఇప్పించి ఇప్పటి వరకు లాభల బాటలో వచ్చే విదంగా చేయడం జరిగింది అదే స్పూర్తితో మన తెలంగాణ అన్ని డిపోలు లాభాలు రావాలి అలాగే నల్లగొండ రిజియన్ లో ఉన్న డిపోలు కూడా ఇంకా మరెన్నో లాభాలు తీసుకోని రావాలి అని కష్టపడాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట డిపో గ్యారెజి సిబ్బంది సూపర్ వైజర్ జైపాల్ రెడ్డి, వెంకటేష్, మెకానిక్స్ మాయ ప్రవీణ్, బీవీ చారి, నాగస్వామి, డీవీ చారి, జనా, హబీబ్, శ్యామ్, దండు నరేష్, శ్రామిక్స్, యాకుబ్, వెంకటేష్, గణేష్, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలను అరికట్టాలి




పెబ్బేరు, అక్టోబర్ 12(తీన్మార్ న్యూస్): బాల్య వివాహాలను అరికట్టాలని లీగల్ సర్వీస్ అథారిటీ వారు అన్నారు. పెబ్బేరు మండల పరిధిలోని వనపర్తి జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ ఆధ్వర్యంలో గురువారం అయ్యవారిపల్లి గుమ్మడం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు బాల్యవివాహాలను అరికట్టడంపై సంపూర్ణ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల్యవివాహాలను అరికట్టడంలో అధికారులు, ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యం ఎంతో అవసరమన్నారు. 18 సంవత్సరాల వయసు నిండకముందు పెళ్లిలు చేయడంతో సంసార జీవితాన్ని మోయలేక ఎన్నో అనర్థాలకు దారి తీస్తుందన్నారు. బాలికలకు బలవంతంగా వివాహాలు చేస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పాఠశాల విద్యార్థునులకు బాల్యవివాహాలను ఎలా ఎదుర్కోవాలి. తల్లిదండ్రులకు ఎలా అవగాహన కల్పించాలి అనే విషయాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పారా లీగల్ వాలంటీర్ ప్రకాష్, అడ్వకేట్ శ్రీ వర్ధన్, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# మాంటిసోరి పాఠశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు





రాజాపేట, అక్టోబర్ 12(తీన్మార్ న్యూస్): రాజాపేట పట్టణ కేంద్రంలో మాంటిసోరి పాఠశాలలో గురువారం బతుకమ్మ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. మహిళా ఉపాధ్యాయులు, విద్యార్థినులు బతుకమ్మ పువ్వును సేకరించి అందంగా బతుకమ్మను పేర్చి పాఠశాల మైదానంలో కలసి సంతోషంగా ఆడుకున్నారు. బతుకమ్మ పాటలు పాడుకుంటూ చుట్టూ తిరుగుతూ బతుకమ్మ పండుగ జరుపుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత బతుకమ్మ పండుగ మరింత గుర్తింపు రావడం పట్ల మహిళా టీచర్లు విద్యార్థులకు బతుకమ్మ విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# నూతన డిఎంహెచ్వో పరిపూర్ణ చారీ కి సన్మానం




**- సన్మానించి వేములకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది**

వలిగొండ, అక్టోబర్ 12(తీన్మార్ న్యూస్): డాక్టర్.సుమన్ కళ్యాణ్ ఆధ్వర్యములో డిఎంహెచ్వో వరసునంద కి మరియు ఎలిజిబెత్ రెడ్డి కి వీడ్కోలు సమావేశం జరిపి శాలువా మరియు మేమెంటోస్తో సన్మానించారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ పరిపూర్ణ చారికి శాలువాతో సన్మానించార. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వో డిఎంయు యశోదమ్మ, డాక్టర్లు జ్యోతి, భరత్, ఉదయ్, సుధీర్ రెడ్డి, రుద్రాణి, వైద్య సిబ్బంది, వివిధ సబ్ సెంటర్ల ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, పాల్గొని ఘన సన్మానం అందించారు.

# ఉప సర్పంచ్ నర్సింహారెడ్డికి పరామర్శ



రాజాపేట, అక్టోబర్ 12(తీన్మార్ న్యూస్): మండలంలోని కుర్రారం గ్రామానికి చెందిన ఉప సర్పంచ్ భూత్పూర్ నరసింహారెడ్డి తల్లి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ నాయకులు నరసింహారెడ్డిని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు నాగిర్తి రాజిరెడ్డి, సంధిలా భాస్కర్ గౌడ్, గౌటే లక్ష్మణ్, కాకళ్ల ఉపేందర్, ఎర్ర గోకుల జస్వంత్, ఎర్ర గోగుల రాజు, జూకంటి బాలస్వామి, మల్లారెడ్డి, సునీల్, గ్రామ బిఆర్ఎస్ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# యువజన కార్యదర్శిగా కోయ బాలరాజు



రాజాపేట, అక్టోబర్ 12(తీన్మార్ న్యూస్): ఆలేరు బిఆర్ఎస్ నియోజకవర్గ యువజన కార్యదర్శిగా రాజాపేట కు చెందిన కోయ బాలరాజు ను డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి నియమించారు. ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి అవకాశం కల్పించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, డిసిసిపి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తన నియామకానికి సహకరించిన రాజాపేట మండల బిఆర్ఎస్ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే సునీత మహేందర్ రెడ్డి గెలుపుకై కష్టపడి పని చేస్తానని గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతానన్నారు.

# గడప గడపకు కాంగ్రెస్ 6 గ్యారెంటీ పథకాలు బ్రోచర్స్ తో ప్రచారం

**– తుర్కయంజాల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్**



ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 12 (తీన్మార్ న్యూస్): తుర్కయంజాల్ మున్సిపాలిటీ 21వ వార్డు లో రెండవ రోజు ప్రచారంలో బాగంగా బుధవారం రోజు శ్రీ శ్రీ ఎన్క్లేవ్ లో స్థానిక కౌన్సిలర్, తుర్కయంజాల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొత్తకుర్మ మంగమ్మ శివ కుమార్ ఇంటి ఇంటి ప్రచారం నిర్వహించి కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన 6 గ్యారంటీ పథకాలను ప్రజలకు వివరించారు. కొత్తకుర్మ మంగమ్మ మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రూ.500 లకే గ్యాస్ సిలిండర్‌ను అందజేస్తామని, 18 ఏళ్లు నిండి ప్రతి యువతికి ఎలక్ట్రిక్ స్కూటీని ఇస్తామన్నారు. వరికి క్వింటాలుకు రూ.2500, ఏకకాలంలో రూ.2లక్షల రుణమాఫీ, ఇల్లు నిర్మించుకునేవారికి రూ.5 లక్షలు ఇస్తామన్నారు. కాంగ్రెస్‌ను ఆశీర్వదించి ఓట్లు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ యొక్క కార్యక్రమం లో టీపీసీసి ప్రచార కమిటీ సభ్యులు కొత్తకుర్మ శివ కుమార్, రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గుడ్ల అర్జున్, మున్సిపల్ ఉపాధ్యక్షులు గిరిధర్, ఎస్సి సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ చెక్క కిషన్, ఉపాధ్యక్షులు లక్ష్మీ పతి, రవి కాలనీ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ఐకమత్యంగా ఉండేందుకు కృషి

**– మాల్ వెల్ఫేర్ ఎలక్ట్రిషన్ అసోసియేషన్ అధ్యక్షుడు వెంకటయ్య**



యాచారం, అక్టోబర్ 12(తీన్మార్ న్యూస్): సమాజంలోని మెకానిక్, ఎలక్ట్రీషియన్ సంఘు సభ్యుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని సంఘం అధ్యక్షుడు యాట వెంకటయ్య తెలిపారు. మాల్ వ్యాపార కేంద్రంలో ఎస్ ఎస్ ఫంక్షన్ హాల్లో గురువారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులందరూ ఐక్యంగా ఉంటూ, అర్హులైన వారు జాబ్ కార్డులు తీసుకోవాలని సూచించారు. జాబ్ కార్డు ఉండడం వల్ల బీమా సౌకర్యం, ఆర్థికపరమైన సమస్యలు పరిష్కారమయ్యే అవకాశం ఉంటుందన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు నజీర్, జీడిమెట్ల వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ ఉప్పు పంచప్ప, ప్రధాన కార్యదర్శి ఎస్కే.దావుద్, జాయింట్ కార్యదర్శి పరిపూర్ణాచారి, కోశాధికారి షకీల్, ఆర్గనైజర్ ప్రవీణ్, యాదయ్య, ఇంచార్జ్ రామాచారి, బాలాపురం వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు నిరంజన్, నగేష్, కోశాధికారి, మహమ్మద్ మజర్ అలీ బేగ్ (బాషా),తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ విరమణ పొందిన మహబూబ్ అలి కు ఘన సన్మానం



రాజాపేట, అక్టోబర్ 12(తీన్మార్ న్యూస్): మండలంలోని పారుపల్లి ప్రాథమిక పాఠశాల అటెండర్ గా చక్కటి విధులు నిర్వర్తించిన మహబూబ్ అలీ ఉద్యోగ విరమణ సందర్భంగా గురువారం నిర్వహించిన వీడ్కోలు కార్యక్రమంలో పలువురు సన్మానించి అభినందించారు. పూలమాలలు, శాలువలు, ప్రత్యేక బహుమతులతో అటెండర్ ను విద్యార్థులు, ఉపాధ్యాయులు, స్థానిక నాయకులు, ప్రతినిధులు, గ్రామస్తులు, పిల్లల తల్లిదండ్రులు సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎనలేని సేవలు అందిస్తూ బడి పిల్లలను తన పిల్లలుగా చూసుకుంటూ పనిచేశారన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వసుంధర మాట్లాడుతూ అటెండర్ మహబూబ్ అలీ ఉద్యోగరీత్యా ఆదర్శనీయుడన్నారు. ఈ కార్యక్రమంలో శ్రావణి, రాణి, సర్పంచ్ ఎడ్ల స్వరూప రామచంద్రారెడ్డి, వార్డు మెంబర్లు జూకంటి జానకి రాములు, మోత్కుపల్లి ప్రవీణ్ కుమార్, ప్రైమరీ స్కూల్ చైర్మన్ భూపతి బాబు, మాజీ చైర్మన్ ఉప్పలయ్య, గొంగిడి యువసేన అధ్యక్షులు ఎండి అస్గర్, గ్రామ శాఖ ఉపాధ్యక్షులు భూపతి కిషన్, గడ్డం వెంకటేష్, తదితరులు వీడ్కోలు తెలిపారు.

# సమాచార హక్కు దినోత్సవం సందర్భంగా పండ్ల పంపిణి



చౌటుప్పల్, అక్టోబర్ 12(తీన్మార్ న్యూస్): సమాచార హక్కు చట్టం 2005 వ సంవత్సరం లో అక్టోబర్ 12వ తేదీన ప్రజలకు అందుబాటులోకి ఈచట్టం అమలులోకి వచ్చింది. నేటికి 18 సంవత్సరాలు పూర్తి చేసుకుని 19వ సంవత్సరం లోకి అడుగుపెడుతున్న సందర్భంగా ఆర్టీఐ రక్షక్ టీం ఆధ్వర్యంలో చౌటుప్పల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ హాస్పిటల్ లో పేషెంట్లకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులు గా ఆర్టీఐ రక్షక్ వ్యవస్థాపక అధ్యక్షులు ఆర్టీఐ సతీష్, రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ రాపోలు లింగస్వామి హాజరయ్యి డాక్టర్ల చేతుల మీదుగా పండ్లు పంపిణీ చేశారు. ఆర్టీఐ సతీష్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం ఏర్పడి 18 సంవత్సరాలు పూర్తి అయిన నేటికి ప్రభుత్వాలు ప్రజలు అడిగిన దరఖాస్తులకు సమాచారాన్ని ఇవ్వకుండా కాలయాపన చేస్తూ రాష్ట్ర కమిషనర్లు లేక రాష్ట్ర సమాచార కమిషన్ లో కొన్ని వేల కేసులు పెండింగ్ లో పెట్టి చట్టానికి ఉన్న లక్ష్యాన్ని నిర్వీర్యం చేస్తున్నారన్నారు.

ఈ చట్టం అమలుకు ఆర్టీఐ కార్యకర్తలు కృషి చేస్తున్న ప్రజా ప్రతినిధులు, అధికారులు కార్యకర్తలను భయపెట్టి అక్రమ కేసులు పెట్టి మానసిక ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు సమాచార హక్కు చట్టం లోని పారదర్శకత జవాబుదారీతనాన్నీ పాటించాలని కోరారు. చట్టం యొక్క ముఖ్య లక్ష్యాలను ప్రభుత్వాలు నెరవేర్చాలని లేనిచో ఆర్టీఐ కార్యకర్తలు ప్రభుత్వాలపై తిరుగుబాటు చేసి చట్ట సభలలో న్యాయ స్థానాల్లో సమాచార హక్కు చట్టం లోని సెక్షన్ లను కాపాడుకుంటామని అలాగే ఆర్టీఐ చట్టం పై ఉన్న సమస్యలను చట్ట సభలలో ప్రశ్నించి, పరిష్కరించే విధంగా ప్రజా ప్రతినిధులపై ఒత్తిడి చేసి ఆర్టీఐ రక్షక్ టీం ద్వారా పోరాడుతామని ప్రతిజ్ఞ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీఐ రక్షక్ టీం రోశనగరి యాదయ్య, బుగ్గరాములు, ఐతరాజు అశోక్ , కత్తుల రవీందర్, వనం విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఆలేరు లో కాంగ్రెస్ పార్టీ లోకి చేరికల జోష్



యాదగిరిగుట్ట, అక్టోబర్ 12(తీన్మార్ న్యూస్): ఆలేరు నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ కి షాక్ మీద షాక్ తగులుతుంది. నియోజకవర్గ స్థాయిలో అన్ని మండలాల అన్ని గ్రామాల నుండి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి అలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బీర్ల ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లోకి చేరికలు జరిగాయి. గురువారం యాదగిరిగుట్ట పట్టణంలో సీనియర్ బిఆరెస్ పార్టీ నాయకుడు, పిఏసీఎస్ వైస్ చైర్మన్ కాటబత్తిని ఆంజనేయులు కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఆత్మకూరు మండలం పోతిరెడ్డిపల్లి, బొమ్మాల రామారం మండలం లక్ష్మీతాండ, చౌదరిపల్లి, మోటకొండూరు మండలంలోని, కొండాపూర్ గ్రామాల నుండి గుండాల మండలం బండకొత్తపల్లి గ్రామం, రాజపేట మండలం నమిలే, పాముకుంట గ్రామాల నుండి సుమారు 2000మంది కాంగ్రెస్ లోకి చేరారు. ఈ ఎన్నికల్లో బీర్ల ఐలయ్యని ఎమ్మెల్యే గెలిపించుకుంటామని తెలిపారు.

# ఎన్నికల నియమావళి పాటించాలి

**– అదనపు కలెక్టర్ వీరారెడ్డి**



ఆలేరు, అక్టోబర్ 12(తీన్మార్ న్యూస్): రాజకీయ పార్టీల నాయకులు ఎన్నికల నియమావళి తప్పనిసరిగా పాటించాలని అదనపు కలెక్టర్ వీరారెడ్డి సూచించారు. బుధవారం ఆలేరు తాసిల్దార్ కార్యాలయంలో రాజకీయ పార్టీల నాయకులకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సభలు, సమావేశాలు, ర్యాలీలకు తప్పనిసరిగా అనుమతులు పొందాలని సూచించారు. ఆయా పార్టీలకు సంబంధించిన వాహనాలకు సైతం పూర్తిస్థాయిలో అనుమతులు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, వివిధ రాజకీయ పార్టీల నాయకులు దూసరి మురళీధర్ గౌడ్, ఎంప ఎజాజ్, కార్తీక్, ఇక్బాల్, తదితరులు పాల్గొన్నారు.


# శంకర్ నాయక్ కి మిర్యాలగూడ టికెట్ కేటాయించాలి



దామరచర్ల, అక్టోబర్ 12(తీన్మార్ న్యూస్): దామరచర్ల మండల కేంద్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంఘాల ఆధ్వర్యంలో మిర్యాలగూడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బడుగు బలహీన వర్గాల అభ్యర్థి అయినటువంటి కేతావత్ శంకర్ నాయక్ ని ప్రకటించాలని కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్య యాదవ్, ఆదివాసీ కాంగ్రెస్ పార్టీ నల్లగొండ జిల్లా ఇన్చార్జి మరియు మిర్యాలగూడ నియోజకవర్గ చైర్మన్ ఆడావత్ నాగు నాయక్, మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కొరకు గత 30 సంవత్సరాలుగా పనిచేస్తూ దామరచర్ల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా తన ప్రస్థానాన్ని ప్రారంభించి రెండుసార్లు జనరల్ స్థానాలలో జడ్పిటిసిగా,ఒకసారి జనరల్ స్థానంలో ఎంపీపీగా ఏకగ్రీవంగా ఎన్నికైనటువంటి శంకర్ నాయక్, మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులుగా మిర్యాలగూడ టౌన్ ప్రెసిడెంట్ గా రెండుసార్లు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నిక కాబడి పార్టీని తన భుజస్కందాలపై నడిపిస్తున్నటువంటి కేతావత్ శంకర్ నాయక్ కి మిర్యాలగూడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ టికెట్ కేటాయించాలని కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ కాంగ్రెస్ పార్టీ దామరచర్ల మండల అధ్యక్షులు వడ్త్యా కృష్ణ నాయక్, దామరచర్ల మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు గుగులోతు శారద నాయక్, నల్గొండ జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఎస్కే సద్దాం, బత్తిని వెంకటేశ్వర్లు గౌడ్, బత్తుల శ్రీను, ఎస్కే ఖాదర్, రవీందర్ నాయక్, శివ నాయక్, ఆనందు, శ్రీనివాస్, శివ చరణ్, ఎస్కే జాకీర్, మజీద్, నాగేశ్వరరావు, వినోద్, రవి, శివ, తదితరులు పాల్గొన్నారు.

# కౌకూరు చేరువులో పడి ఇద్దరు యువకులు మృతి





జవహర్ నగర్, అక్టోబర్ 12(తీన్మార్ న్యూస్): కౌకురు బార్న పేట దర్గా దగ్గర ఇద్దరు యువకులు చెరువులో పడి మృతి చెందడంతో విషాద ఛాయలు అలుముకున్నాయి. దర్గాలో ఉర్సు ఉత్సవాల్లో పాల్గొనేందుకు లంగర్ హౌస్ నుండి వచ్చి చెరువులో స్నానానికి వెళ్లిలోతు తెలియక ప్రమాదవశాస్తు చెరువులో మునిగి మరణించారు. ఈ ఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. సర్కిల్ ఇన్స్పెక్టర్ సీతారాం తెలిపిన వివరాల ప్రకారం కౌకూర్ దర్గాలో బుధవారం ఉర్సు పండుగను పురస్కరించుకొని లంగర్ హౌస్ కు చెందిన సలీం(30) ఫార్వీజ్ (17) కుటుంబ సభ్యులతో కలిసి ఉర్సు పండుగ కోసం వచ్చి ఎంతో సంతోషంగా పండగ జరుపుకొని, గురువారం ఉదయం సలీం మరియు పర్వేజ్ కుటుంబ సభ్యులతో స్నానానికి చెరువు దగ్గరికి వెళ్లి నలీం, పర్వేజ్ లోతు తెలియక ప్రమాదవశాత్తు మునిగి మరణించారు. ఇదంతా కూడా కుటుంబ సభ్యుల ముందే మునిగి చనిపోవడంతో వాళ్లని ఓదార్చడము ఎవరి తరము కాలేదు. ఇది గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. సలీం మృతదేహం పర్వీజ్ మృతదేహం కోసం చాలాసేపు వెతికి గజ ఈతగాళ్లను రంగంలోకి దింపి మృతదేహాన్ని బయటకు తీశారు, అనంతరం పోస్టుమార్టం కోసం గాంధీ దవఖానకు తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# జాన పద కళకారులను ఆదుకోవాలి

ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 12 (తీన్మార్ న్యూస్): జానపద కళాకారులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలి జానపద కళాకారుల సంఘం మండల అధ్యక్షులు కంబాలపల్లి పెంటయ్య అన్నారు. పోల్కంపల్లి గ్రామములో జానపద కళాకారుల సమావేశం నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా పెంటయ్య పాల్గొని కళకారులను ఉద్దేశించి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అనేకమంది జానపద కళాకారులు తమ కలలు నమ్ముకుని జీవనాన్ని కొనసాగిస్తున్నారని వారికి పింఛన్లు ఇళ్ల స్థలాలు ఇండ్లు లేక నేడు దుర్భర జీవితాన్ని అనుభవిస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వంలో జానపద కళాకారులకు ఎలాంటి సహాయ సహకారాలు అందలేదని అన్నారు. జానపద కళ నమ్ముకొని జీవిస్తున్న కళాకారులకు జీవనోపాధికి కల్పించి కళాకారులను అన్ని విధాలుగా ఆదుకోవాలని ఆయన కోరారు.

అనంతరం పోల్కంపల్లి గ్రామ జానపద కళాకారుల సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. గ్రామ నూతన అధ్యక్షులుగా చెరుకూరి పెద్దనరసింహ, కార్యదర్శిగా ఏదుల పెంటయ్య, ఉపాధ్యక్షులుగా పంది మల్లయ్య, సహాయ కార్యదర్శిగా చెరుకూరి చిన్న బిక్షపతి, కోశాధికారిగా ఏదుల యాదయ్య, గౌరవ అధ్యక్షులుగా పంది నర్సింహ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# ఈవిఎం గోడౌన్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



ములుగు, అక్టోబర్ 12 (తీన్మార్ న్యూస్): ఈ.వి.ఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి గురువారం సాయంత్రం తనిఖీ చేశారు. త్రైమాసిక తనిఖీల్లో భాగంగా కలెక్టరేట్ లో గల ఈ.వి.ఎం. గోడౌన్ ను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తనిఖీ చేశారు. ముందుగా గోడౌన్ సీల్ ను పరిశీలించి రాజకీయ ప్రతినిధులు, అధికారుల సమక్షంలో సీల్ తీసి లోపలికి వెళ్ళీ ఈ.వి.ఎం., వి.వి.ప్యాట్లు ఉన్న గది లోపల పరిశీలన చేసి తిరిగి సీల్ వేయించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, గోడౌన్ పరిసర ప్రాంతంలో పరిశుభ్రంగా ఉంచాలని, అనుమతి లేనిదే ఎవ్వరినీ లోపలికి అనుమతించరాదని అధికారులను, సెక్యూరిటీ గార్డ్ కు తెలిపారు. కలెక్టర్ వెంట రిటర్నింగ్ అధికారి ఐటిడిఎ పిఓ అంకిత్, అదనపు కలెక్టర్ డి ఎస్ వెంకన్న, ఆర్ డి ఓ సత్యపాల్ రెడ్డి, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు బి ఆర్ ఎస్ పార్టీ సకినాల శశికాంత్, బిజెపి పార్టీ సి హెచ్ భాస్కర్ రెడ్డి, శ్రీమంతుల రవీంద్ర చారి, కాంగ్రెస్ పార్టీ యం డి.చాంద్ పాషా, గొల్లపల్లి రాజేందర్ గౌడ్, బొమ్మ కంటిరమేష్, మద్రి రాజు, సిపిఎం పార్టీ కొర్ర రాజు ఎన్నికల విభాగం సూపరిం టెండెంట్ సంధ్య రాణీ, ఎన్నికల డిప్యూటీ తహసిల్దార్ విజయ్ కుమార్, అనిస్ ఫాతిమా, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కొలనుపాక జెడ్పీ హైస్కూల్ లో బతుకమ్మ సంబరాలు

ఆలేరు, అక్టోబర్ 12(తీన్మార్ న్యూస్): మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులకు బతుకమ్మ పండుగ విశిష్టతను వివరించారు. విద్యార్థులు రంగురంగు పూలతో బతుకమ్మలను పేర్చి బతుకమ్మ ఆటపాటలు ఆడారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రామచంద్రయ్య, ఉపాధ్యాయులు సత్యవతి, రేష్మ, లక్ష్మణ్ నాయక్, సైదా, యశోద, లింగయ్య, తదితరులున్నారు.



# శ్రీ రాఘవేంద్ర విద్యాలయంలో బతుకమ్మ సంబరాలు

**– ఏర్పాట్లు చేసిన విద్యార్థులు, ఉపాధ్యాయులు**

వనపర్తి టౌన్, అక్టోబర్ 12(తీన్మార్ న్యూస్): పెబ్బేరు శ్రీ రాఘవేంద్ర విద్యాలయంలోని ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు కలిసి బతుకమ్మను ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా విద్యార్థులు ఆటపాటలతో బతుకమ్మని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాఘవేంద్ర విద్యాలయం ప్రిన్సిపాల్ బీజీష్ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ సాంస్కృతిక చిహ్నం, తెలంగాణలో ప్రతి ఆడపడుచు బతుకమ్మని జరుపుకుంటారని, తెలంగాణ వచ్చిన తరువాత బతుకమ్మకు పండుగకు ఒక ప్రత్యేక గుర్తింపు వచ్చిందని చెప్పారు. దీనితోపాటు విద్యార్థులకు విద్యతో పాటు ఆటపాటలు ఏర్పాటు చేస్తే విద్యార్థులు దృఢంగా తయారు అవుతారని చెప్పారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు కోలాటంలో పాల్గొన్నారు. కార్యక్రమం తదనంతరం గ్రామంలోని ప్రజలందరూ సంతోషంగా బతుకమ్మ, దసరా పండుగలను జరుపుకోవాలని కోరారు. సెలవు రోజుల్లో విద్యార్థులను బయటికి పంపొద్దని విద్యార్థుల తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులు సూచించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు, మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.





# మల్లన్న గుట్టపై వేముల వీరేశం ప్రత్యేక పూజలు

**- పూజలో పాల్గొన్న కాంగ్రెస్ శేణులు**





భువనగిరి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 12(తీన్మార్ న్యూస్): రామన్నపేట మండలంలోని నిదానపల్లి గుట్టపై వెలిసి ఉన్న శ్రీ స్వయంభు భ్రమరాంబ మల్లికార్జున స్వామి (చిన్న శ్రీశైలం) ని నకిరేకల్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ కు అండగా ఉండి ఆదరించాలని మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సిరిగిరెడ్డి మలారెడ్డి, మండల నాయకులు జెల్ల వెంకటేశం, జినుకల ప్రభాకర్, గంగుల రాజీరెడ్డి, ఎంపీటీసీ రేహన్, మాదురి జ్యోతి, అక్రమ్, వైద్యం సాయి, గ్రామ శాఖ అధ్యక్షుడు కోండ శేఖర్ గౌడ్, మాజీ సర్పంచ్ కోండ బుచ్చిబాబు గౌడ్, నాయకులు కొండ శీను గౌడ్, కోండ అశోక్, చల్ల బిక్షం, బెల్లం మల్లయ్య, వర్కల రవీందర్, కదారి వెంకటేశం, నారపాక రమేష్, చల్ల సైదులు ,కొనతం నరేష్, ఏకుల రామస్వామి, రాచకొండ యాదగిరి, వంగాల శ్రీనివాస్, వీరమల్ల భిక్షం, కొండ రవి, వర్కల ఎల్లయ్య, గోగు సత్తయ్య, ఈసం గాలయ్య, నారపాక జడ్జీవన్ రావ్, నకరికంటి సుదర్శన్, భాష మల్ల యాదయ్య, బొడ్డుపల్లి మహేష్, పబ్బతి చింటూ, కొండ మహేష్, కొండ రాఘవేందర్, వంగాల శివ, కొండ నరేష్, బొడ్డుపల్లి నర్సింహా, కదారి మహేష్, చల్ల శ్రీశైలం, కదారి రాజశేఖర్, కొండ శేఖర్, వర్కాల మహేష్, తదితరులు పాల్గొన్నారు.



# సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ

**- సెయింట్ మేరీ స్కూల్లో ఘనంగా బతుకమ్మ సంబరాలు**











నల్లగొండ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 12(తీన్మార్ న్యూస్): జిల్లాలోని చిట్యాల మున్సిపాలిటీ కేంద్రంలో సెయింట్ మేరీ ప్రైవేటు పాఠశాలలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు బతుకమ్మను పేర్చి కోలాటాలతో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు అలెగ్జాండర్, జమురుద్దీన్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృత సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ అని తెలిపారు. పాఠశాల ఆధ్వర్యంలో విద్యార్థులకు తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రకృతి ఆరాధించే పెద్ద పండుగని, తెలంగాణ రాష్ట్రంలో సంస్కృతి, నాగరికత, సాంప్రదాయాలు ఉట్టిపడేలా జరుపుకునే పూల పండుగే బతుకమ్మని, ప్రపంచ దేశాల్లో ఉండే తెలుగు వారందరూ జరుపుకునే పూల పండుగే బతుకమ్మని,ప్రపంచ దేశాల్లో ఉండే తెలుగు వారందరూ ఈ పండుగను ఘనంగా జరుపుకుంటారని తెలిపారు. బతుకమ్మ పండుగ అంటే మహిళలందరూ సంతోషంగా ప్రకృతిలో మమేకమై జరుపుకునే అద్భుతమైన పండుగని అన్నారు. బతుకమ్మ పండుగ వచ్చిందంటే ఆడబిడ్డలకు ఎంతో సంతోషం కలుగుతుందని, బతుకమ్మ అంటే ఆడపడుచు, అందుకే బతుకమ్మను ప్రతి ఒక్క ఇంటి ఆడపడుచుగా భావిస్తారన్నారు. రకరకాల పువ్వులు గానుగ పూలు, తంగేడు పూలు, బంతి పూలు, చామంతి పూలు, జిల్లేడు పూలు, గడ్డి పూలు కలిపి బ్రతకమ్మను పేర్చి, శిఖరం లేదా సిగ మీద గుమ్మడి పువ్వు ను వుంచి పసుపు, కుంకుమలతో అలంకరిస్తారు. ఈ పూల పండుగ ఎంగిలిపువ్వు బతుకమ్మతో మొదలుపెట్టి సద్దుల బతుకమ్మతో ముగిసిపోతుందని తెలిపారు. తదుపరి పాఠశాల ఆవరణలో విద్యార్థులు బతుకమ్మలను పెట్టి, బతుకమ్మ పాటలు పాడి, కోలాటాలు ఆడి, నృత్యాలు చేసి బతుకమ్మ పండుగను జరుపుకున్నారు. ఉపాధ్యాయులు జానకిరామ్ రెడ్డి, యాదగిరిరెడ్డి, సిలువేరు యాదగిరి, ఏరుకొండ పద్మ, నర్రా బిక్షంరెడ్డి, పావని, లక్ష్మి, స్వాతి, లావణ్య, శోభ, త్రివేణి, సునీత, అర్చన, విద్యార్థులు తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బతుకమ్మ వేడుకలు



పెబ్బేరు, అక్టోబర్ 12(తీన్మార్ న్యూస్): రంగాపూర్ హైస్కూల్లో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రంగాపూర్ ప్రధానోపాధ్యాయులు ఎస్.జయరాములు ఆధ్వర్యంలోఉపాధ్యాయ బృందం విద్యార్థులు చక్కగాఅలంకరించిన రకరకాల పూలతోబతుకమ్మలను ఘనంగా నిర్వహించారని ప్రధానోపాధ్యాయులు ఎస్ జయరాములు తెలిపారు. ఊరేగింపుగా విద్యార్థులతో వెళ్లి స్థానిక చెరువు దగ్గర బతుకమ్మని నిమజ్జనం చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు వేనాచారి, భాస్కర్, గోవర్ధన్ రెడ్డి, రాంప్రసాద్, నరేందర్ గౌడ్, రాజశేఖర్ గౌడ్, ఎంఎస్ విజయ కుమార్,నాగన్న, మల్లికార్జున్, వరలక్ష్మి, ఇందిరా, పర్వీన్ సుల్తానా, అరుణ, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతా నియమాలు తప్పనిసరి





శ్రీకాకుళం అర్బన్: వాహనదారులు రహదారి భద్రతా నియమాలు తప్పక పాటించాలని కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ అన్నారు. జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యాన 34వ జాతీయ రహదారి భద్రతా వారోత్సవాల పోస్టర్లను కలెక్టరేట్లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛత పక్షోత్సవాలు-2023లో భాగంగా రహదారి భద్రతా వారోత్సవాలు ఈనెల 18 నుంచి 24వ తేదీ వరకు నిర్వహి స్తున్నట్లు తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన లేకపోవడం వల్ల రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయన్నారు. రోడ్డు ప్రమాదాలపై ప్రజల్లో పూర్తిస్థాయి అవగాహన కల్పించాలనే ముఖ్య ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సీటు బెల్టు, హెల్మెట్ ధరించడం ప్రతిఒక్కరి విధి కావాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసు యంత్రాంగం తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలను ఇస్తున్నాయన్నారు. మద్యం తాగి వాహనం నడపడం, మైనర్లు వాహనాలు నడపడం చట్ట రీత్యా నేరమని తెలిపారు. 18ఏళ్లు దాటిన వారంతా చట్టపరంగా మో టార్ వెహికల్ లైసెన్సులను తీసుకోవాలన్నారు. డ్రైవింగ్ వ్యక్తిగత అనుభవంగా కాకుండా సామాజిక బాధ్యతగా గుర్తించాలన్నారు. వాహనాలు కండీషన్లో ఉండకపోవడం, అతివేగం, డ్రైవర్ల నిర్లక్ష్యం, అవగాహన లోపంతో రోడ్డు ప్రమాదాలు ఎక్కువ సంభవిస్తున్నాయని చెప్పారు. చాలాచోట్లబ్లాక్ స్పాట్స్‌ను గుర్తించి సేఫ్టీ స్పాట్స్‌గా మార్చి నట్లు తెలిపారు. స్పెషల్ డ్రైవ్ ద్వారా ప్రమాదాల సంఖ్యను గణనీయంగా తగ్గించగలుగుతున్నామన్నారు. ప్రయాణంలో మొబైల్ వాడకం, మద్యపానం, అతివేగంవల్ల ఎక్కువగా ప్రమాదాలు సంభవిస్తున్నాయని తెలిపారు.

# కోరడ విప్పిన అబ్కారీ శాఖ

**- ఎన్నికల నియమావళి ఉల్లంఘిస్తే కఠిన చర్యలు**

**- రామన్నపేట సర్కిల్ పరిధిలో ఐదు రోజుల్లో 11 కేసులు నమోదు**

**- 110.6 లీటర్ల మద్యం సీజ్**










రామన్నపేట, అక్టోబర్ 12(తీన్మార్ న్యూస్): రామన్నపేట అబ్కారీ శాఖ అధికారులు కోరడ విప్పారు. ఈ సర్కిల్ పరిధిలో మొత్తం మూడు మండలాలు కలవు. ఎన్నికల కోడ్ జారీ అయిన రోజు నుండి గురువారం వరకు మొత్తం 11 కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. రామన్నపేట మండల పరిధిలో 2 కేసులు, చౌటుప్పల్ మండల పరిధిలో 4 కేసులు, సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలో 5, చొప్పున లిక్కర్ 66.5 లీటర్లు, బీరు 44.6 లీటర్లు ను సీజ్ చేసినట్లు, సార 10 లీటర్లు, బెల్లం పాణకం 100 లీటర్లు, స్టోరేజ్ కల్లు 400 లీటర్లు లను పారాబోసి స్థావరాలను ధ్వంసం చేసినట్లు మొత్తం వాటి విలువ రూ.1,27,550/- రూపాయలు ఉంటుందని తెలిపారు. అనంతరం ఎక్సైంజ్ అధికారులు మాట్లాడుతూ ఎన్నికల నియమావళి ఉల్లంఘిస్తే ఎవరైనా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, మా సర్కిల్ పరిధిలో ఎక్కడికైనా మద్యం రవాణా చేస్తున్నట్లు పట్టుబడిన, సమాచారం వచ్చిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని, ఎన్నికల సమయం, కోడ్ ఉన్నందున గ్రామాలలో మద్యం అమ్మకాలు చేయ్యోద్దని, అక్రమంగా అమ్మకాలు చేస్తున్నట్లు మా దృష్టికి వచ్చిన ఎవరిని ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఈ కేసులకు సంబంధించి రామన్నపేట ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగలత, ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ శోభారాణి, శంకర్, సిబ్బంది తిరుమల్ గౌడ్, రామోజీ, వీరయ్య, అనిత, గోపీనాథ్ రెడ్డి, స్వప్న, తదితరులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియా ద్వారా ఇతర పార్టీల వారిని అనుచిత వ్యాఖ్యలకు హెచ్చరిక





**- ఎస్సై పరమేష్**

నేరేడుచర్ల, అక్టోబర్ 12(తీన్మార్ న్యూస్): నేరేడుచర్ల పట్టణ మరియు గ్రామాలలో యువతి యువకులు మరియు ప్రజలకు నేరేడుచర్ల పోలీస్ వారి హెచ్చరిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ సోషల్ మీడియాలో వాట్సాప్, ఫేస్ బుక్, ట్విట్టర్ గ్రూపులపై ఇతర వ్యక్తులు గాని పార్టీలను రెచ్చగొట్టేవిధంగా, కించపరిచే విధంగా, అవమానపరిచే విధంగా పోస్టులు పెడితే చట్టపరమైన చర్యలు తప్పవని గ్రూప్ అడ్మిన్ లు అందరూ మీ మీ గ్రూపులలోని సభ్యుల గురించి తెలుసుకొని, పై విధమైన చర్యలకు ఎవరైనా పాల్పడే అవకాశం ఉంటే అలాంటి వారిని గ్రూప్ నుంచి తొలగించాలని, లేనియెడల వాళ్ళు చేసే చర్యలకు అడ్మిన్ బాధ్యత వహించాల్సి వస్తుంది తెలిపారు.

## మన ముందుకు వచ్చింది మన బతుకమ్మ..!



ఊరువాడ ఒక్కచోట చేరి ఆడబిడ్డలు ఆనందంగా
రంగురంగుల పువ్వులతో కీర్తిస్తూ స్వాగతం
పలకగా...
మన ముందుకు వచ్చింది మన బతుకమ్మ..!
మహిళలు తమ కష్ట సుఖాలను పాటల ద్వారా
చెప్పుతూ స్వాగతం
పలకగా...
మన ముందుకు
వచ్చింది మన
బతుకమ్మ..!
మాయమ్మ నువ్వమ్మ
మమ్మేలు మాయమ్మ
అంటూ
వేడుకొనగా...
మన ముందుకు
వచ్చింది మన
బతుకమ్మ..!
బతుకమ్మల చుట్టూ
చప్పట్లు చరుస్తూ వలయంగా తిరుగుతూ మహిళలు
గాజుల సవ్వడితో స్వాగతం పలకగా...
మన ముందుకు వచ్చింది మన బతుకమ్మ..!
తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక
అయిన మన 'బతుకమ్మ' పండుగను తెలంగాణ
ఆడబిడ్డలు అందరూ ఘనంగా జరుపుకోవాలని
కోరుకుంటూ...
తెలంగాణ రాష్ట్ర అడపడుచులకీ....
ఎంగిలిపువ్వు బతుకమ్మ శుభాకాంక్షలు

# కుర్రారం అంగన్వాడీ లో బతుకమ్మ సంబరాలు



రాజాపేట, అక్టోబర్ 12(తీన్మార్ న్యూస్): మండలంలోని కుర్రారం అంగన్వాడి కేంద్రంలో గురువారం బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు. జిల్లా అధ్యక్షురాలు బూరుగు స్వప్న ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అంగన్వాడి పిల్లలు, తల్లులు పిల్లలు ప్రాథమిక పాఠశాల విద్యార్థినిలు మహిళా ఉపాధ్యాయులు గ్రామస్తులు పాల్గొన్నారు. పువ్వుని సేకరించి బతుకమ్మని పేర్చి పాటలు పాడుతూ అంగన్వాడీ కేంద్రం ముందు పండుగను జరుపుకున్నారు. బతుకమ్మ పండుగ విశిష్టతను బూరుగు స్వప్న వివరించారు.

# ఇంజ నరేష్ ను సన్మానించిన రాహుల్ గాంధీ టీం సభ్యులు



రాజాపేట, అక్టోబర్ 12(తీన్మార్ న్యూస్): యూత్ కాంగ్రెస్ డోర్ టు డోర్ ప్రజల వద్దకు ఆరు పథకాల కార్డుతో కార్యక్రమాన్ని నిర్వహించినందుకు గాను యూత్ కాంగ్రెస్ రాజపేట మండల అధ్యక్షుడు ఇంజ నరేష్ ను గురువారం సన్మానించి అభినందించారు. యువజన కాంగ్రెస్ రాహుల్ గాంధీ టీమ్ సభ్యులు, టీపిసిసి అధికార ప్రతినిధి చామల కిరణ్ కుమార్ రెడ్డి లు ఇంజ నరేష్ ను బోనగిరి పార్లమెంట్ ఎగ్జిక్యూటివ్ మీటింగ్ లో సన్మానించారు. ఆలేరు నియోజకవర్గంలో యువజన లో మంచి నాయకుడని భువనగిరి ఇంచార్జ్ అభినందించారు.

# తెలంగాణ అన్ని నియోజకవర్గాలలో పోటీ చేస్తాం

- వైఎస్ఆర్టిపి అధినేత షర్మిల
- పార్టీ ముఖ్య నాయకులతో సమావేశం ఏర్పాటు
- త్వరలో పార్టీ టికెట్లు కేటాయింపు
- నకిరేకల్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పొకల అశోక్










నల్లగొండ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 12(తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 119 నియోజకవర్గాలలో వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అభ్యర్దులు పోటీలో ఉంటారని ఆ పార్టీ అధినేత వైఎస్ షర్మిల అన్నారు. గురువారం హైదరాబాద్ లోని లోటస్ పాండ్ లో గల పార్టీ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ స్థాయి ముఖ్య నాయకులతో జరిగిన సమావేశంలో రాష్ట్రంలో అని నియోజకవర్గాలలో పోటీ చేస్తున్నామని, అభ్యర్దులు ఎంపిక దాదాపు చివరి దశలో ఉన్నదని, అభ్యర్దులు పేర్లు అతి త్వరలో పార్టీ కార్యాలయం నుండి ప్రకటన వస్తుందని తెలియజేశారు. అన్ని నియోజకవర్గాలలో పోటీ చేయాలనుకునే అభ్యర్దులు, ఆశావహులు టికెట్ కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. నకిరేకల్ నుండి బరిలో పోకల అశోక్ నకిరేకల్ నియోజకవర్గం వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ నుండి ఎమ్మెల్యే అభ్యర్ధి గా పోకల అశోక్ బరిలో ఉండనున్నట్లు గురువారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన సమావేశం అనంతరం మీడియా సమావేశంలో తెలియజేశారు. నేను ఎల్లప్పుడూ పార్టీ నాయకత్వానికి, ప్రజలకి అందుబాటులో ఉంటూ, ప్రజల సమస్యల పై పోరాడుతూ, ప్రజల మన్ననలు నాపై ఉన్నందున నకిరేకల్ ఎమ్మెల్యే టికెట్ నాకే దక్కుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. త్వరలో పార్టీ టికెట్ ల కేటాయింపు ఉన్నందని, అందరూ దరఖాస్తులు చేసుకోవాలని, తనను కూడా పక్క దరఖాస్తు చేసుకోవాలని సూచించారనీ తెలిపారు. వైఎస్ఆర్ అభిమానులు, పార్టీ అభిమానులు అందరికీ పార్టీలో సముచిత స్థానం ఉంటుందని, అన్ని వర్గాల ప్రజలకు, ఆదరణ ఉన్నదని తెలియజేశారు.

# బిఆర్ఎస్ మరియు బీజేపి పార్టీలను వీడి కాంగ్రెస్ లో భారీగా చేరికలు

- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన వేముల
- వేముల వీరేశం రాకతో ఉత్సాహంలో కాంగ్రెస్ శ్రేణులు







రామన్నపేట, అక్టోబర్ 12(తీన్మార్ న్యూస్): బిఆర్ఎస్ మరియు బీజేపి పార్టీలను వీడి కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు జరిగాయి. గురువారం జెపి గార్డెన్ లో జరిగిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మండలంలోని జనంపల్లి గ్రామం నుండి సుమారు 100 మందికి పైగా కార్యకర్తలు గ్రామ శాఖ అధ్యక్షులు చల్లమల్ల లింగా రెడ్డి, సీనియర్ నాయకులు సంగిశెట్టి సుదర్శన్ ల సమక్షంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్ధి వేముల వీరేశం పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న తీరు నచ్చక పార్టీలను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా వేముల వీరేశం ను అత్యధిక మెజార్టీతో గెలిపించే బాధ్యత మన అందరిపై ఉన్నదని, అన్ని మండలాల కంటే అత్యధిక మెజార్టీ రామన్నపేట నుండే ఇస్తామని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ముక్త కంఠంతో శపథం చేసి హామీ ఇచ్చారు. పార్టీలో చేరిన వారిలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ మాజీ అధ్యక్షులు బొంత మల్లేష్, పల్లపు రాములు, బండ కృష్ణా రెడ్డి, వరికుప్పల జగత్, రేఖ ఐలయ్య, రేఖ మహేష్, మట్టేపల్లి సత్యనారాయణ, బాత్క జంగయ్య, మారసాని ఐలయ్య, బొంత శ్రీశైలం, ఆనంద్, మహేష్, జక్కలి యాదయ్య, వంగాల మారయ్య, చొప్పరి మల్లేష్, వరికుప్పల రాములు, కుమార్, బొంత ముత్తయ్య, పండుగ శివ, నరేష్, మహేష్, సింగం సాయి, దేషబోయిన రవి, ఏర్రబోయిన అశోక్, బొంత నర్సింహా, వంగాల గణేష్, రాజు, పోషబోయిన నవీన్, చొప్పరి నవీన్, మారసాని మల్లేష్, నడిగోటి సురేష్, పట్టు మనోజ్ లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సింగిరెడ్డి మల్లారెడ్డి, పట్టణ అధ్యక్షుడు మిరియాల మల్లేశం, మహిళ విభాగం అధ్యక్షురాలు మేడి శోభారాణి, గ్రామ శాఖ అధ్యక్షులు చల్లమల్ల లింగారెడ్డి, సీనియర్ నాయకులు సంగిశెట్టి సుదర్శన్, ఉపాధ్యక్షులు పబ్బు వెంకటేష్, ఆగు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి రేఖ సైదులు, నాయకులు చెక్కర గోపాల్, బండ సంతోష్ రెడ్డి, రేఖ వెంకన్న, అక్కేనపల్లి మల్లేష్, పండుగ నాగేష్, నక్క ప్రవీణ్, అక్కేనాపల్లి పొడయ్య, వంగాల ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

# భగీరథలో తగ్గుతున్న నీటి సరఫరా



కొల్లాపూర్: రోజురోజుకు నీటి సరఫరా తగ్గుతుండటంతో ఆందోళన నెలకొంది. మార్చి నుంచి ఏప్రిల్, మే, జూన్, జులై నెలలు కీలకంగా ఉన్నాయి. ఈ కాలానికి 5 టీఎంసీల నీళ్లు కావాల్సి ఉంది. నేటికి కూడా సంబంధిత అధికారులు ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టలేదు. భగీరథ పథకానికి ప్రధానమైన కృష్ణానదిలో శ్రీశైలం తిరుగుజలాలు వేగంగా తగ్గిపోతున్నాయి. వేసవిలో మాత్రం తాగునీటికి కటకట తప్పదని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొల్లాపూర్ మండలం ఎల్లూరులో మిషన్ భగీరథ పథకం ద్వారా 6 జిల్లాలు (మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల, వికారాబాద్) పరిధిలోని 19 పురపాలికలు, 4 వేల గ్రామాలకు పైగా ప్రజలకు తాగునీటి సరఫరా చేయాలి. ఎంజీకేఎల్ఐలోని ఎల్లూరు లిఫ్ట్ ద్వారా భగీరథకు నీటిని అందిస్తున్నారు. ప్రస్తుతం ఎల్లూరు రేగుమాన్‌గడ్డ తీరంలో శ్రీశైలం తిరుగుజలాలు 10వ తేదీ శుక్రవారం నాటికి 830 అడు గుల మేర నిల్వ జలాలున్నాయి. 800 నుంచి 820 అడుగుల వరకు నీటి నిల్వ ఉంటేనే ఎత్తిపోసుకోవడానికి అవకాశం ఉంటుంది. ప్రస్తుతం 30 అడుగుల మేర తిరుగుజలాలు ఉన్నాయి. ఈ పరిస్థితుల్లోనూ ఇప్పటికీ మహాత్మాగాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల (ఎంజీకేఎల్ఐ) నుంచి పొలాలకు సాగునీరందిస్తున్నారు. భగీరథకు నీటిని సరఫరా చేసే ఎల్లూరు జలాశయం సామర్థ్యం కేవలం 0.35 టీఎంసీలే. గ్రామాల్లో ప్రతి మనిషికి 100 లీటర్లు, పురపాలికలో 135 లీటర్ల ప్రకారం ప్రతిరోజు ఇంటింటికి తాగునీరు అందించాల్సి ఉంది. ఎల్లూరు భగీరథ ద్వారా రోజు 637 లక్షల లీటర్ల నీటి సరఫరా కావాల్సి ఉన్నా.. 560 లక్షల లీటర్ల జలాలు సరఫరా అవుతున్నాయి. ఒక్క కొల్లాపూర్ నియోజకవర్గంలోని 7 మండలాలు, పురపాలికకు 31 లక్షల లీటర్ల తాగునీటిని శుద్ధి చేసి సరఫరా చేయాల్సి ఉంది. కానీ శుక్రవారం నుంచి 25 లక్షల లీటర్ల నీటి సరఫరా మాత్రమే అవుతుండటం గమనార్హం. దీనికి కారణం ప్రధానంగా లీకేజీలు, అసంపూర్తి పనుల వలన నీటి వృథా కొనసాగుతోంది. 34 టీఎంసీల నీటి ఎత్తిపోత.. : ఎంజీకేఎల్ఐలోని ఎల్లూరు లిఫ్ట్ నుంచి మంగళవారం వరకు 34 టీఎంసీల నీటిని పంపులతో ఎల్లూరు జలాశయంలోకి ఎత్తిపోసినట్లు నీటిపారుదలశాఖ కొల్లాపూర్ డీఈ లోకిలాల్ చెప్పారు. 40 టీఎంసీల నీటి ఎత్తిపోతల లక్ష్యంగా ఉందన్నారు. ప్రస్తుతం 1, 2, 4 పంపులతో నీళ్ల ఎత్తిపోతల కొనసాగుతోంద%రి%న్నారు. 3వ పంపు మోటారుకు మరమ్మతులు జరుగుతున్నాయన్నారు. సాంకేతిక కారణాలతో 5వ మోటారు పని చేయడం లేదన్నారు. ఎల్లూరు రేగుమాన్‌గడ్డ తీరంలో శ్రీశైలం తిరుగుజలాల నీటినిల్వ తగ్గిపోతోందని అయినా సాగు, తాగునీటికి నీటిసరఫరా చేస్తున్నామని డీఈ పేర్కొన్నారు. వేసవిలో తాగునీటి అవసరాల దృష్ట్యా సాగు నీటికి నీటి సరఫరా నిలిపివేతకు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు. వేసవిలో ప్రజలు నీటిని పొదుపుగా వాడుకొని సహకరించాలని డీఈ కోరారు. ఈ నెలలోనే ఎండలు మండిపోతున్నాయి. తాగునీటి అవసరాలు కూడా పెరిగాయి. ఈ పరిస్థితుల్లో కొల్లాపూర్ పురపాలికకు 4 లక్షల లీటర్ల నీటి సరఫరా రోజు చేయాల్సి ఉండగా 2.50 లక్షల నీటిసరఫరా మాత్రమే జరుగుతోంది. దీనివలన విలీన గ్రామాలు, శివారు గ్రామాల్లో ప్రజలు తాగునీటికి ఇబ్బందులు పడుతున్నారు. ఇక మిగతా 6 జిల్లాల పరిధిలోని పురపాలిక, గ్రామాల ప్రజలకు 637 లక్షల లీటర్ల నీటి సరఫరాకు గాను 5.80 లక్షల నీటి సరఫరా జరుగుతోంది. ఏడాది పాటు 365 రోజులకు భగీరథకు 7.76 టీఎంసీల నీటి కేటాయింపు ఉంది. నిత్యం 0.56 నుంచి 0.60 టీఎంసీల వరకు నీళ్లను వాడుకుంటున్నారు. ఇప్పటికే 75 శాతం వరకు టీఎంసీల నీళ్లను భగీరథకు వాడుకున్నారు. ఈ వేసవిలో మాత్రం 5 టీఎంసీల నీళ్లు భగీరథకు కావాల్సి ఉంది. ఇప్పటి నుంచే తాగునీటి సరఫరాపై, ప్రత్యామ్నాయ చర్యలపై దృష్టి పెట్టకపోతే మే నుంచి తాగునీటి సమస్య తీవ్రం కావొచ్చని నిపుణులు, ప్రజలు పేర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో గ్రామాల్లో చేతిపంపు బోర్లు, తాగునీటి పథకాలను వినియోగంలోకి తెచ్చేలా చర్యలు చేపట్టాలంటూ ప్రజలు కోరుతున్నారు.

# నోరూరే ఆహారం.. ఉపాధికి మార్గం



పాలమూరు:జిల్లాలో కొందరు మహిళలు ఆహార ఉత్పత్తి యూనిట్ల నిర్వహణలో సత్తా చాటుతున్నారు. స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా స్త్రీనిధి, బ్యాంకు లింకేజీ, పీఎం ఆత్మనిర్భర్ పథకాల కింద రుణాలు పొందుతూ నిర్వహిస్తున్న యూనిట్లను మరింతగా విస్తృతపరిచే దిశగా అడుగులు వేస్తున్నారు. ఇందుకు కేంద్ర ప్రభుత్వం దీన్‌దయాళ్ అంత్యోదయ యోజన కింద ఇస్తున్న స్వల్ప వడ్డీ రుణాలను సద్వినియోగం చేసుకుంటున్నారు. తమిళనాడుకు చెందిన భువనేశ్వరి కుటుంబం మహబూబ్‌నగర్‌లో స్థిరపడింది. తండ్రి ద్వారా తీపి చెకోడీల తయారీ నేర్చుకున్నారు. దశాబ్ద కాలంగా చెకోడీల తయారీ యూనిట్ నడుపుతున్నారు. గణేశ్‌నగర్‌లోని స్వర్ణశక్తి మహిళా సంఘంలో సభ్యురాలిగా చేరి స్త్రీనిధి, బ్యాంకు లింకేజీ రుణాలు తీసుకుని యూనిట్‌ను అభివృద్ధి చేశారు. తీపి చెకోడీలను ప్యాకెట్లుగా చేసి 'ఓం శాంతి ఫుడ్స్' పేరుతో హోటళ్లు, బేకరీలు, కిరాణా దుకాణాలకు సరఫరా చేస్తున్నారు. ఖర్చులు పోగా నెలకు రూ.30వేలకు పైగా ఆర్జిస్తున్నారు. దీన్‌దయాళ్ అంత్యోదయ యోజనకు తన యూనిట్‌ను ఎంపిక చేయడం ఆనందంగా ఉందని భువనేశ్వరి చెబుతున్నారు. తీపి పదార్థాల తయారీతో జడ్చర్లలో గుర్తింపు తెచ్చుకున్న పి.సుధ రాజరాజేశ్వరి మహిళా సంఘంలో సభ్యురాలు. బాదేపల్లి ఆర్టీసీ బస్టాండు ప్రాంతంలోని తన నివాసంలో దశాబ్దకాలంగా యూనిట్ నిర్వహిస్తూ చక్కెర, బెల్లం భక్ష్యాలు, బూందీ లడ్డూ, అరిసెలు ఇలా 10 రకాల తీపి వంటలు తయారు చేస్తున్నారు. ఆర్డర్లను బట్టి నిత్యం వివిధ రకాల ఆహార పదార్థాలు తయారు చేసి సరఫరా చేస్తున్నారు. ఖర్చులు పోను నెలకు రూ. 30వేలకు పైగా ఆదాయం వస్తోందని ఆమె చెబుతున్నారు. అధికారులు తన యూనిట్‌ను గుర్తించి దీన్‌దయాళ్ అంత్యోదయ యోజన కింద రూ. 40వేలు మంజూరు చేశారని, మరింతగా విస్తరించేందుకు సద్వినియోగం చేసుకుంటానని సుధ చెబుతున్నారు.

# కిక్కిరిసిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం

- తొలుత మల్లన్న గుట్ట పై స్వామి వారి దర్శనం.. - పలు గ్రామాల నుంచి కాంగ్రెస్ లో భారీగా చేరికలు... - కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన వేముల.. - నూతన ఉత్సాహంలో కాంగ్రెస్ శ్రేణులు... - అత్యధిక మెజార్టీనే లక్ష్యం...





**నల్లగొండ జిల్లా బ్యూరో చీఫ్ (తీన్మార్ న్యూస్):** కాంగ్రెస్ పార్టీలోకి వేముల వీరేశం రాకతో పార్టీ శ్రేణులలో నూతన ఉత్సాహం పెరిగింది. గురువారం రామన్నపేట మండల కేంద్రంలో గల జేపీ గార్డెన్ లో జరిగిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. నకిరేకల్ నియోజకవర్గం, మాజీ శాసన సభ్యులు వేముల వీరేశం కాంగ్రెస్ పార్టీలో చేరి, ఎమ్మెల్యే అభ్యర్ధిగా పార్టీ అభ్యర్థిత్వాన్ని పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి అధ్వర్యంలో ఖారారు చేసుకుని రామన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు. ముందుగా మడలంలోని నిధానపల్లి గ్రామంలోని చిన్న శ్రీశైలం గా పేరు గాంచిన మల్లన్న స్వామిని దర్శించుకుని, సభ స్థలానికి చేరుకున్నారు. వివిధ గ్రామాల నుంచి వివిధ పార్టీల నుండి వేముల వీరేశం ఆధ్వర్యంలో కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మండల పార్టీ అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలువురు నాయకులు మాట్లాడుతూ... వేముల వీరేశం కాంగ్రెస్ పార్టీలో చేరడం కార్యకర్తలకు నూతన ఉత్సాహం వచ్చిందని, ఇదే ఉత్సాహంతో ముందుకు సాగుతూ ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేసి, అత్యధిక మెజార్టీ తో గెలిపించుకుంటామని తెలిపారు. నియోజకవ్గంలోని అన్ని మండలాల కంటే అత్యధిక మెజార్టీ ఇచ్చే మండలం రామన్నపేట అని, ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ అభిమానులు కావచ్చు, వేముల వీరేశం అభిమానులు కావచ్చు ఎవరైనా సరే ప్రతి ఒక్కరూ ఓటు బ్యాంక్ గా మారి గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.



**వేముల వీరేశం మాట్లాడుతూ.....**

నా అభ్యర్దిత్వానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలుపుతూ... నకిరేకల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేసి, అత్యధిక మెజార్టీ కోసం అందరూ ముందుండాలని, ముందుగా ఉన్న పార్టీ కార్యకర్తలకు ఎలాంటి అపద వచ్చిన నేను ఉన్న అనే బరోసా ఇస్తున్నానని, ఎవరు అదర్య పడొద్దని సూచించారు. నాతో వచ్చిన నాయకులు, కార్యకర్తల కంటే ముందు నుండి ఉండే నాయకులు, కార్యకర్తలకే ముందు అన్ని ప్రాధాన్యత ఉంటుందని, అన్ని చోట్ల లాగా వెంట వచ్చిన వారికి ప్రాధాన్యత ఇచ్చి, ముందువారిని పక్కకి పెట్టే ఆలోచన ఉండదనీ, అందరికీ సముచిత స్థానం కల్పిస్తానని, నేను పార్టీలో చేరిన రోజునే అక్కడ కూడా ఇదే హామీ ఇచ్చి పార్టీలో చేరానని, ఎప్పుడు ఏ అపద ఉన్న తలుపు తట్టితే నేను రావడానికి సిద్ధం అని తెలియజేశారు. అన్ని గ్రామాల నుండి చాలా మంది కాంగ్రెస్ పార్టీ అభిమానులు, కార్యకర్తలు ఇంకా రాలేదు. అందరికీ ఇక్కడ జరిగే ప్రతి విషయం తెలియజేయాలి అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఓ సముద్రం అని, ఇక్కడ ఎవరికైనా పోటీ చేసే అధికారం ఉన్నదని, ఎవరు పోటీ చేసిన అందరం కలిసికట్టుగా ముందుకు సాగుతూ పని చేసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, అధికార ప్రతినిధి మేడి రవిచంద్ర, రామన్నపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మిర్యాల మల్లేశం, సీనియర్ నాయకులు అయిటిపాముల శేఖర్, రామేశ్వరం, మారుపల్లి మల్లారెడ్డి, గంగుల వెంకట రాజిరెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు మేడి శోభారాణి, కొత్తగూడెం సర్పంచ్ చిల్లర కైలాసం, రామన్నపేట ఎంపీటీసీ ఎండి రేహాన్, దుబ్బాక ఎంపీటీసీ మదూరి జ్యోతి, మాజీ సర్పంచులు దేవి రెడ్డి సావిత్రమ్మ, గుండాల నరసింహ, ఆకవరపు మధుబాబు, పూస బాల నరసింహ, నాయకులు సింగనబోయిన జంగయ్య యాదవ్, జెల్లా వెంకటేశం, అయ్యాడపు నర్సిరెడ్డి, గోదాసు పృథ్వీరాజ్, అక్రమ్, జెల్లా వెంకటేశం, సాల్వరు లింగం, ప్రవీణ్, గోగు హరిప్రసాద్, కొండ శేఖర్ గౌడ్, కడారి శ్రీను, చిన్న లచ్చి చంద్రయ్య, వివిధ గ్రామాల నుండి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.



# 11 నెలలు అవుతున్నా.. ఏ కార్యాలయం ఎక్కడుందో!

కొత్తచెరువు: అధికార వికేంద్రీకరణలో భాగంగా ప్రజలకు పాలన చేరువచేసి.. తక్కువ సమయంలో ప్రజల సమస్యలు పరిష్కరించాలనే ఉద్దేశంతో కొత్త జిల్లాలను ప్రభుత్వం ఏర్పాటుచేసింది. పుట్టపర్తి కేంద్రంగా శ్రీసత్యసాయి జిల్లా ఏర్పడి 11 నెలలు అవుతున్నా.. ఏ కార్యాలయం ఎక్కడ ఉందో నేటికీ చాలామందికి తెలియదు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలు కార్యాలయం ఎక్కడ అంటూ అటూ.. ఇటు తిరుగుతున్నారు. ఎన్నో కష్టాలు పడి ప్రజలు సమస్యలతో కార్యాలయం వద్దకు వెళితే ఉన్నతాధికారి అందుబాటులో ఉండరు. జిల్లాలోని వివిధ శాఖల కార్యాలయాల నిర్వహణపై ఉన్నతాధికారుల పర్యవేక్షణ కొరవడటంతో పాలన గాడితప్పుతోంది. పుట్టపర్తి కేంద్రంగా ఏప్రిల్ 4న సత్యసాయి జిల్లా ఏర్పాటైంది. ఇప్పటి వరకు ఆయా కార్యాలయాల్లో అవసరమైన అధికారులు, సిబ్బంది ఏర్పాటు జరగలేదు. ఉన్నవారితోనే కాలం సాగదీస్తున్నారు. నేటికీ కొన్ని కార్యాలయాలు ఉమ్మడిగా ఉండటం, దస్త్రాల విభజన జరగక పాలనపరంగా సమస్యలు వస్తున్నాయి. జిల్లా విభజన జరిగిన తర్వాత రికార్డుల విభజన పూర్తి చేయలేకపోయారు. కలెక్టరేట్‌తో పాటు వివిధ శాఖల జిల్లా కార్యాలయాల్లో రికార్డులను భద్రపరిచేందుకు బీరువాలు లేకపోవడంతో ఉద్యోగులు ఇబ్బందులు పడుతున్నారు. నూతనంగా జిల్లా ఏర్పాటైన కార్యాలయాలు పుట్టపర్తి పరిసరాల్లో వివిధ ప్రాంతాల్లో ఉండటం, రవాణా సౌకర్యం లేకపోవడం, చిన్నపాటి గదుల్లో విధులు నిర్వర్తించడానికి అధికారులు, ఉద్యోగులు ఇబ్బందులు పడుతున్నారు. కొందరు అధికారులు పట్టణంలో గదులు అద్దెకు తీసుకొని, అవసరమైన సమయంలో మాత్రమే కార్యాలయాలకు వెళ్తున్నారు.

నూతనంగా శ్రీసత్యసాయి జిల్లా ఏర్పాటై 11 నెలలు అవుతున్నా నేటికీ ఉమ్మడి అనంత జిల్లా నుంచే పలు శాఖల అధికారులు సేవలందిస్తున్నారు. రెవెన్యూ శాఖలో జరిగే బదిలీలన్నీ, సర్వీసులకు



సంబంధించిన అన్ని విషయాలు అనంత జిల్లా కలెక్టరేట్ నుంచి జరుగుతున్నాయి. కొన్ని శాఖల అధికారులు నిర్వహణ వ్యయం తదితర వాటిని ప్రతి నెల అనంతపురంలోకి కార్యాలయాలకు బిల్లులు పంపించి, మంజూరు చేయించుకుంటున్నారు. విద్యుత్తు, జిల్లా పరిషత్, మైనింగ్, గ్రంథాలయం, భూసేకరణ, ఉపాధికల్పన, హెచ్ఎన్ఎస్ఎస్, పట్టణ ప్లానింగ్, తదితర విభాగాల పాలనా వ్యవహారాలన్నీ అనంత నుంచే కొనసాగిస్తున్నారు. జిల్లా ప్రజలకు ఏదైనా అవసరమైతే అనంతకు వెళ్లాల్సిందే. శ్రీసత్యసాయి జిల్లాలో పలు శాఖల్లో జిల్లాస్థాయి అధికారులు ఇన్‌ఛార్జులే కొనసాగుతున్నారు. పంచాయతీరాజ్, ఆర్అండ్‌బీ, పబ్లిక్ హెల్త్, మలేరియా, గృహనిర్మాణం, ఆర్‌డబ్ల్యూఎస్, విద్యశాఖ, మెప్మా, టిడ్కో, డీఆర్‌డీఏ, డీపీవో, తదితర శాఖలకు ఇన్‌ఛార్జులే ఉన్నారు. కొన్ని జిల్లా కార్యాలయాలకు ఒక్కొక్కరోజు తలుపులు కూడా తీయని పరిస్థితి ఉంది. జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాల్లో ఉద్యోగులు, సిబ్బంది కొరతతో దస్త్రం ముందుకు సాగడం లేదు. ప్రజలు కాళ్లరిగేలా తిరగాల్సిన పరిస్థితి వచ్చింది. కలెక్టరేట్‌లోని మూడు విభాగాల్లో 50 శాతం సిబ్బంది కొరతతో పనులు ముందుకు సాగడం లేదు.

# అనుమతి కొంత.. దోపిడీ అంతకంత

చిత్తూరు : విధానాలు మారినా పేదలకు ఇసుక ఇక్కట్లు తప్పడం లేదు. ఒకప్పుడు ఉచితంగా దొరికే ఇసుక ఇప్పుడు ట్రాక్టరు ఇసుకకు రూ.5 వేలు వెచ్చించాల్సి వస్తోంది. రేవులు, నిల్వ కేంద్రాల్లో నామమాత్రపు బిల్లులు తీసుకుని, వాటి ఆధారంగా ఒకటికి మించి రవాణా చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. దూరాన్ని బట్టి ధర పెంచేసి పేదల అవసరాన్ని ఆసరాగా చేసుకుని జేబులు నింపుకొంటున్నారు. సరిహద్దు దాటి ఇసుకను రవాణా చేయరాదని స్పష్టమైన ఆదేశాలున్నా స్థానిక చిరునామాతో బిల్లులు రాయించుకుని తమిళనాడుకు తరలించి విక్రయిస్తున్నారు. స్థానికంగా వ్యవసాయ పొలాలు, వాగులు వంకల్లోని ఇసుకను స్థానికంగా ఉన్న నాయకులు అక్రమంగా దోచుకుంటున్నారు. ప్రభుత్వ అభివృద్ధి పనులు, జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాల కోసం స్థానికంగా గుర్తించిన ఇసుక నిల్వలను ఇదే అదనుగా కొందరు అక్రమంగా తరలించి విక్రయిస్తున్నారు. ఇసుక అక్రమ రవాణాను అడ్డుకోవాల్సి సంబంధిత శాఖల సిబ్బంది పట్టించుకోవడం లేదు. పూతలపట్టు మండలం వావిల్‌తోట వద్ద ఇటీవల ఇసుక తవ్వకాలు ప్రారంభించారు. పరిసర గ్రామాల ప్రజలకు ఇచ్చేది ఒకింత అయితే దూర ప్రాంతాల నుంచి వాహనాలు వచ్చి ఇక్కడ ఇసుక తీసుకెళుతున్నాయి. ఏదో ఒక గ్రామం చిరునామా బిల్లులో నమోదు చేసి, ఇష్టం వచ్చిన చోటకు తీసుకెళ్లి విక్రయిస్తున్నారు. లోడింగ్ సమయంలో మొదటి లోడుకు ఇచ్చిన బిల్లుతోనే మరికొన్ని తరలిస్తున్నారు. దీంతో అక్రమం అంతకంత జరుగుతోంది. యాదమరి మండలంలోని వాగులు వంకల్లోని ఇసుకను జేసీబీలు, ట్రాక్టర్లతో తవ్వి ఒకచోట నిల్వ చేస్తున్నారు. రాత్రి వేళ తమిళనాడుకు, పరిసర గ్రామాలకు తరలించి విక్రయిస్తున్నారు. జీడీనెల్లూరు మండలం కొట్రకోన, నందనూరు, చిత్తూరు గ్రామీణ మండలం ఎన్.ఆర్.పేట సమీపంలోని ఇసుక



నిల్వలున్నాయి. ఓ ప్రైవేటు సంస్థ ఇసుక తవ్వకాలకు అనుమతి పొందినా అది నామమాత్రమే. కొందరు రాజకీయ నాయకులు ఇష్టానుసారం ఇసుకను తవ్వి తరలిస్తున్నారు. నగరి నియోజకవర్గ పరిధిలో జగనన్న కాలనీల్లో గృహ నిర్మాణ అవసరాల కోసం ఏకాంబరకుప్పం, ఓజీకుప్పం, మిట్టపాలెం వద్ద ఇసుక నిల్వలను గుర్తించి తవ్వుకునేందుకు అనుమతినిచ్చారు. అక్కడ గృహనిర్మాణశాఖ, రెవెన్యూ, మున్సిపల్ అధికారులు సంతకాలతో ఎన్ని లోడ్‌లనే వివరాల తో పర్మిట్లు ఇస్తేనే తీసుకెళ్లాలి. కొట్రకోన,బీఎన్ఆర్‌పేట, అనంతా పురం, ఆనగల్లు, వావిల్ తోట, ముత్తుకూరు, నందనూరు వద్ద ఇసుక తవ్వకాలు చేపట్టారు. వీటిలో కొంత సక్రమం ఉంటే అంతకు రెట్టింపు అక్రమంగా ఇసుకను రవాణా చేస్తున్నారు. జగనన్న కాలనీలు, ప్రభుత్వ అభివృద్ధి పనుల కోసం పర్మిట్ తీసుకుని రీచ్ నుంచి ఇసుకను తీసు కెళ్తే సంబంధిత కాలనీకి చేరుకోగానే అక్కడి సిబ్బంది దాన్ని వెనక్కి తీసుకుంటారు. అలా చేయకుంటే ఇసుక కాంట్రాక్టరు నష్టపోతారు.

# బస్తాపై వెయ్యి తగ్గింది



చెన్నేకొత్తపల్లి, : ఆరుగాలం శ్రమించి వ్యయప్రయాసాలకోర్చి సాగుచేసిన వేరుసెనగ రైతులకు తీరని వేదన మిగులుతోంది. పెట్టుబడి ఖర్చు అధికంగా వెచ్చిస్తే కొనుగోలు ధర ఒక్కసారిగా పడిపోయిందని వాపోతున్నారు. గత నెల 15 వరకు 46 కిలోల కే6 రకం బస్తా రూ.3,800 నుంచి రూ.4 వేల వరకు పలికింది. అనంతరం దాదాపు రూ.1000 తగ్గింది. ఉగాది తర్వాత మరింత తగ్గుతుందని వ్యాపారులు, దళారులు ప్రచారం చేస్తున్నారు. మద్దతు ధర, కొనుగోలు కేంద్రాలు లేకపోవడంతో అయినకాడికి అమ్ముకోవాల్సిన పరిస్థితి నెలకొంది. ఉమ్మడి అనంతపురం జిల్లాలో 1,04,987 ఎకరాల్లో సాగైంది. నెలాఖరుకు కోతలు పూర్తయ్యే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. పంట అమ్మేశాక కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేస్తే ఉపయోగమేమిటని రైతులు ప్రశ్నిస్తున్నారు. గతేడాదితో పోలిస్తే ఈసారి పంటకు చీడపీడల సమస్యలు ఎక్కువ. వాటిని అధిగమించేందుకు వేలాది రూపాయలు పెట్టి మందులు పిచికారీ చేశారు. ధర బాగుంటే కొంతవరకైనా కలిసొస్తుందనుకుంటే నిరాశే మిగిలింది. ఆరెకరాల్లో వేశాను. గత ఏడాదికన్నా రెండు, మూడుసార్లు అధికంగా మందులు పిచికారీ చేయాల్సి వచ్చింది. ఇందుకు ఎకరాకు రూ.10 వేల నుంచి రూ.15 వేలు వెచ్చించాల్సి వచ్చింది. దళారులు, వ్యాపారుల మోసాలు నిలవరించాలంటే సత్వరమే మద్దతు ధర ప్రకటించి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి. ఎనిమిదెకరాల్లో సాగు చేశాను. 20 రోజుల్లో తొలగించాలి. రోజురోజుకు పడిపోతున్న ధరలను చూస్తుంటే ఆందోళన కలుగుతోంది. ఎకరాకు 25 బస్తాలు వచ్చే అవకాశం ఉంది. వ్యాపారులు, దళారులు కుమ్మక్కయ్యారు. బస్తాపై రూ.వెయ్యి నష్టపోయే అవకాశం ఉంది. వేరుసెనగ కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై ఇప్పటివరకు ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆదేశాలు రాలేదు. ప్రతిపాదనలు పంపాం. ఆదేశాలు రాగానే సమాచారం ఇస్తాం. మార్కెట్ రేటును అనుసరించి మద్దతు ధర మారే అవకాశం ఉంది.

# పారిశ్రామిక పార్కులో కనిపించని మౌలిక వసతులు

తిరుపతి: జాతీయ రహదారులు.. రైల్వే రవాణా సౌకర్యం.. పరిశ్రమల ఏర్పాటుకు అనుకూలమైన పరిస్థితులు ఉన్నా ఆశించిన స్థాయిలో ఏర్పాటు కావట్లేదు.. ఇందుకు ప్రధానంగా ఆయా ప్రాంతాల్లో మౌలిక వసతులు సక్రమంగా లేకపోవడమే ప్రధాన కారణం. ఉమ్మడి చిత్తూరు జిల్లా పరిధిలో పారిశ్రామిక పార్కులు (ఐపీ) ఏర్పాటు చేసినా కనీస వసతులు కల్పించలేదు. దీనివల్ల ఆశించిన స్థాయిలో పారిశ్రామికవేత్తలు పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపడం లేదు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు అనేక సానుకూల అంశాలు ఉన్నాయి. ఇటు చెన్నై అటు బెంగళూరుకు అతి సమీపంలో ఉంది. తిరుపతి, బెంగళూరు, చెన్నై విమానాశ్రయాలు అందుబాటులో ఉన్నాయి. కృష్ణపట్నం, చెన్నై ఓడరేవులు సైతం వివిధ వస్తువుల రవాణాకు ఎంతో ఉపయోగపడతాయి. ఇటీవలి కాలంలో ఆరు వరుసల రహదారుల నిర్మాణం వేగవంతం కావడంతో మరింత మెరుగైన రవాణా వ్యవస్థ అందుబాటులోకి వస్తోంది. రైల్వే సౌకర్యం ఉండటంతో పారిశ్రామికవేత్తలు తమ ఉత్పత్తులను ఎక్కడికైనా రవాణా చేసేందుకు ఆస్కారం ఉంది. గంగవరం మండలంలోని గండ్రాజుపల్లెలో సుమారు 500 ఎకరాల్లో పారిశ్రామికపార్కు ఏర్పాటు చేశారు. ఇక్కడ ఇప్పటికే పలు పరిశ్రమలు ఏర్పాటయ్యాయి. ఇప్పటికీ అంతర్గత రహదారుల సరిగ్గా లేవు. డ్రైనేజీ, నీటి సౌకర్యం లేదు. పరిశ్రమలో పనిచేసే వ్యక్తులు వస్తే వసతి సౌకర్యం లేకపోవడంతో బయట ఉండాల్సి వస్తోంది. పీలేరు పరిధిలోని పారిశ్రామిక వాడలోనూ పూర్తిస్థాయిలో మౌలిక వసతులు ఏర్పాటు చేయలేదు.తిరుపతి, బెంగళూరు, చెన్నై విమానాశ్రయాలు అందుబాటులో ఉన్నాయి. కృష్ణపట్నం, చెన్నై ఓడరేవులు సైతం వివిధ వస్తువుల రవాణాకు ఎంతో ఉ



పయోగపడతాయి. ఇటీవలి కాలంలో ఆరు వరుసల రహదారుల నిర్మాణం వేగవంతం కావడంతో మరింత మెరుగైన రవాణా వ్యవస్థ అందుబాటులోకి  పాగలి, రౌతుసూరమాల ఐపీల్లోనూ ఇదే పరిస్థితి నెలకొంది. ప్రభుత్వం ఐపీల్లో సరైన సౌకర్యాలు కల్పించకపోవడంతో పారిశ్రామికవేత్తలు తమ సంస్థలను నెలకొల్పేం దుకు ఆలోచిస్తున్నారన్న వాదనలు వినిపిస్తు న్నాయి. వీటిని ఏర్పాటు చేయడంతోపాటు ఆయా ఐపీల పరిధిలో పనిచేసే సిబ్బందికి అవసరమైన వసతులు కల్పిస్తే మరింత అభివృద్ధి చెందేందుకు ఆస్కారం ఉంటుంది.-తిరుపతి డివిజన్‌లో గుర్తించిన భూమి : 57617.49 ఎకరాలు-చిత్తూరు డివిజన్‌లో గుర్తించిన భూమి : 15006.40 ఎకరాలు-ఉమ్మడి చిత్తూరు జిల్లాలో అభివృద్ధి చేసిన ఐపీలు : 28-అభివృద్ధి చేసిన భూమి : 2919.51 ఎకరాలు-అభివృద్ధి చేయని పారిశ్రామికవాడలు : 46-అభివృద్ధి చేయని భూమి విస్తీర్ణం : 7969.89 ఎకరాలు

# పట్టణ ఆరోగ్యకేంద్రాల్లో వైద్యుల కొరత

అనంతపురం :ఉమ్మడి జిల్లాలో పలుచోట్ల ఖాళీ పోస్టులను భర్తీ చేయకపోవడంతో ఈ దుస్థితి నెలకొంది. కొన్ని కేంద్రాలకు ఇన్‌ఛార్జి వైద్యులను నియమించినా పరిస్థితిలో మార్పు లేదు. దీంతో రోగులకు అగచాట్లు తప్పడం లేదు. ఇరు జిల్లాల్లో మొత్తం 44 పట్టణ పీహెచ్‌సీలు ఉండగా 13 వైద్యుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఆయా వాటికి సమీప కేంద్రాల వైద్యులకు అదనపు బాధ్యతలు అప్పగించారు. వీరు రెండు రోజుల అక్కడ, రెండు రోజులు ఇక్కడ అనే విధంగా సేవలు అందించాల్సి వస్తోంది. అనంత జిల్లా గుంతకల్లులోని భాగ్యనగర్, సత్యనారాయణపేట, పామిడి, తాడిపత్రిలో టైలర్స్‌కాలనీ, శ్రీనివాసపురం, అంబేద్కర్ కాలనీ, కళ్యాణదుర్గంలో ఒంటిమిద్ది, రాయదుర్గంలో శాంతినగర్, కణేకల్ రోడ్డు, శ్రీసత్యసాయి జిల్లా కదిరిలో నిజాంవలి కాలనీ, రాజీవ్‌నగర్, ధర్మవరంలో సాయినగర్, పెనుకొండలోని కేంద్రాలలో వైద్యుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. కనీస సౌకర్యాలు లేని అద్దె భవనాల్లో కేంద్రాలను నిర్వహిస్తున్నారు. రోగులకు పరీక్షలు నిర్వహించేందుకు ల్యాబ్‌లు ఉండాలి. కొన్నిచోట్ల ఉన్నా పరీక్షలు చేయని పరిస్థితి నెలకొంది. సిబ్బంది కొరతతో సేవలకు విఘాతం కలుగుతోంది. కుళ్లాయినాయక్, డీసీహెచ్‌వో, సత్యసాయి జిల్లా ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం.



సేవలకు ఆటంకం కలగకుండా ఇన్‌ఛార్జి వైద్యులను నియమించాం. సిబ్బంది అందుబాటులో లేకపోతే చర్యలు తీసుకుంటాం. కేంద్రాల నిర్వహణపై ఆరా తీస్తున్నాం. కొన్ని భవనాల నిర్మాణలకు సంబంధించి పనులు జరుగుతున్నాయి. దీంతో అద్దె భవనాల్లో కొన్ని కేంద్రాలను నిర్వహిస్తున్నాం. ఊరి చివర ఆరోగ్య కేంద్రం ఉంది. రూ.50 ఇచ్చి ఆటోలో వెళ్లినా వైద్యులు అందుబాటులో ఉండటం లేదు. రోజుకు 10 నుంచి 15 మంది కేంద్రానికి వస్తున్నారు. ఇక్కడి సిబ్బందే మందులు ఇచ్చి పంపిస్తున్నారు. గతంలో టీస్టాల్ నిర్వహించే గదిలో పీహెచ్‌సీ ఏర్పాటు చేశారు. పేదలకు వైద్య సేవలు అందటం లేదు

# మొదటి ప్యాకేజీ కోసం రెండోది ఆపేశారు

## పులివెందుల హైవే టెండర్లలో అంతా రహస్యమే

అమరావతి: ఏదైనా రహదారి పనుల్లో ఓ ప్యాకేజీలో సమస్య ఉంటే.. తర్వాత ప్యాకేజీని యథావిధిగా కొనసాగిస్తారు. వైయస్ఆర్ జిల్లాలోని పులివెందుల మీదుగా వెళ్లే ఓ హైవే విషయంలో మొదటి ప్యాకేజీ పనులను అధికార పార్టీనేతలు ఎక్కువ అంచనాలతో దక్కించుకోవాలని చూశారనే ఫిర్యాదులపై విచారణ సాగుతోంది. తర్వాత ప్యాకేజీలో ఫిర్యాదులు లేకపోయినా దాన్ని తెరవకుండా కాలయాపన చేయడం గుత్తేదారుల్లో చర్చనీయాంశమైంది. మొదటి ప్యాకేజీ టెండరు దక్కించుకోవాలనుకుంటున్న అధికార పార్టీ నేతలకు మేలు చేసేందుకే రెండో ప్యాకేజీ తెరవడంలేదనే విమర్శలొస్తున్నాయి. వైయస్ఆర్ జిల్లాలోని ముద్దనూరు నుంచి పులివెందుల, బి.కొత్తపల్లి, శ్రీసత్యసాయి జిల్లాలోని గోరంట్ల మీదుగా హిందూపురం వరకు జాతీయ రహదారి 716-జిని 4 వరుసలుగా విస్తరిస్తున్నారు. ముద్దనూరు నుంచి పులివెందుల మీదుగా బి.కొత్తపల్లి వరకు 56 కి.మీ. విస్తరణకు రూ.891.44 కోట్ల అంచనా వ్యయంతో మొదటి ప్యాకేజీగా, బి.కొత్తపల్లి-గోరంట్ల మధ్య 54 కి.మీ. విస్తరణకు రూ.650.59 కోట్ల అంచనా వ్యయంతో రెండో ప్యాకేజీగా టెండర్లు పిలిచారు. మొదటి ప్యాకేజీలో రూ.200 కోట్లు అదనంగా అంచనాలు పెంచారని, ఇతరులను బిడ్లు వేయకుండా ఒత్తిళ్లు చేశారని రహదారి రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వశాఖ(మోర్త్)కు ఫిర్యాదులందాయి.



దీంతో 3 నెలలుగా బిడ్లు తెరవకుండా, మోర్త్ విజిలెన్స్ విభాగం విచారణ జరుపుతోంది. రెండో ప్యాకేజీ సాంకేతిక బిడ్లను అక్టోబరులో తెరిచారు. ఇందులో 7 సంస్థలు అర్హతలు సాధించినట్లు ప్రకటించారు. సాంకేతిక బిడ్లు తెరిచిన ఒకటి, రెండు వారాల్లోనే ధరల బిడ్లు తెరిచి, అంచనా కంటే తక్కువ మొత్తానికి కోట్‌చేసిన గుత్తేదారు సంస్థకు పనులు అప్పగిస్తారు. కానీ 3 నెలలుగా రెండో ప్యాకేజీ ధరల బిడ్లు తెరవడంలేదు. ఎప్పుడు తెరుస్తారనే సమాచారాన్ని కూడా గుత్తేదారు సంస్థలకు తెలపడంలేదు. పులివెందుల మీదుగా వెళ్లే మొదటి ప్యాకేజీపై

# అధికారమిచ్చినా.. అభివృద్ధి ఏదీ?

## నియోజకవర్గాల్లో దీర్ఘకాలిక సమస్యలు



రాయదుర్గం:కృష్ణా జలాలను బీటీ ప్రాజెక్టుకు తరలించే పనుల్ని ఆరు నెలల్లో ప్రారంభిస్తామంటూ రాయదుర్గంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం జగన్ హామీ ఇచ్చారు. ఏడాదిన్నర గడుస్తున్నా కార్యరూపం దాల్చలేదు. ప్రస్తుతం కొనసాగుతున్న అసెంబ్లీ సమావేశంలోనైనా బీటీపీ సమస్యను ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి ప్రస్తావించి.. నిధులు తీసుకొచ్చి పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. హెచ్చెల్సీ ఆధునికీకరణ పనులు పునరుద్ధరించాలని ఆయకట్టు రైతులు డిమాండ్ చేస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో అధికార పార్టీ ప్రజాప్రతినిధులు కేవలం హాజరు కోసమే శాసనసభకు వెళ్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అసెంబ్లీ వేదికగా జిల్లా సమస్యలపై చర్చించి.. నిధులు రాబట్టడంలో వైకాపా ఎమ్మెల్యేలు పూర్తిగా విఫలమయ్యారనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. సమావేశాల నిర్వహణ సమయంలో అమరావతికి వెళ్లడం.. రిక్త హస్తాలతో జిల్లాకు తిరిగి రావడం పరిపాటిగా మారిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అధికారంలోకి వచ్చి మూడున్నరేళ్లు దాటినా..ఏ ఒక్కరూ జిల్లాకు ఆశించిన స్థాయిలో నిధులు సాధించింది లేదు. పెండింగ్ ప్రాజెక్టుల్లో ఒక్కటీ కొలిక్కిరాలేదు. స్వయంగా తామే శంకుస్థాపన చేసిన పనుల్ని పట్టలెక్కించడంలోనూ వైకాపా ప్రజాప్రతినిధులు విఫలమవుతున్నారు. ప్రజల్లో వ్యతిరేక భావన వస్తోందనే భయంతో కొన్ని పనులకు బడ్జెట్‌లో కేటాయింపులు చేయించినా.. వాటిని రాబట్టలేకపోతున్నారు. ఈమేరకు ఉమ్మడి అనంత జిల్లాలోని 14 నియోజకవర్గాల్లో అభివృద్ధి అటకెక్కింది. మంగళవారం అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభమయ్యాయి. రాష్ట్ర పద్దును ఆర్థిక మంత్రి ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో పెద్దమొత్తంలో నిధులు రాబట్టి పెండింగ్ పనుల్ని పూర్తి చేసేలా కృషి చేయాలనే డిమాండ్ జిల్లా వాసుల నుంచి వినిపిస్తోంది. పట్టణంలో వైద్యవిధాన ఆసుపత్రి నత్తనడకన సాగుతోంది. దీంతో రోగులు ఇబ్బందులు పడుతున్నారు. 2019లో రూ.19కోట్లతో ఆస్పత్రి భవనం నిర్మించేందుకు నిధులు మంజూరయ్యాయి. రెండేళ్ల క్రితమే పాత భవనాలను కూల్చివేయడంతో ఇటు రోగులు, అటు వైద్య సిబ్బందికి కష్టాలు తప్పడం లేదు. నిత్యం ఆసుపత్రికి 700 మందికి పైగా వస్తుంటారు. ఇక్కడ వైద్యులు ఉన్నా తగిన భవనాలు లేవు. ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ప్రత్యేక దృష్టి సారించి పూర్తి చేయించాలని ప్రజలు కోరుతున్నారు. జీడిపల్లి-పేరూరు ఎత్తిపోతల పథకంలో భాగంగా రాప్తాడు నియోజకవర్గం పరిధిలో దేవరకొండ, తోపుదుర్తి, ముట్టాల, సోమరవాండ్లపల్లి జలశయాల నిర్మాణానికి రెండేళ్ల కిందట సీఎం జగన్‌మోహన్‌రెడ్డి శంకుస్థాపన చేశారు.

# మురుగునీటి సమస్యకు పరిష్కారం

తిరుపతి :నగరంలోని అలిపిరి, శివజ్యోతినగర్, ఎర్రమిట్ట తదితర ప్రాంతాల నుంచి ఉత్పత్తి అయ్యే మురుగునీరు ప్రస్తుతం వినాయకసాగర్‌లో కలుస్తూ మురుగునీటి కుంటగా మార్చింది. స్మార్‌సిటీ ప్రాజెక్టుల్లో భాగంగా వినాయకసాగర్‌ను ఆధునికీకరిస్తున్న నేపథ్యంలో మురుగునీటి సమస్యను పరిష్కరించేందుకు సాగర్ ఎగువభాగంలో రూ.10 కోట్లతో 5 ఎం.ఎల్.డి సామర్థ్యం గల మురుగునీటి శుద్ధి కేంద్రాన్ని అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మించి జనవరి తొలివారంలో ప్రారంభానికి సిద్ధమవుతున్నారు. పభుత్వ రంగ సంస్థ నీర్ (నేషనల్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీరింగ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్) రూపొందించిన పైట్కథారిడ్ పరిజ్ఞానంతో దేశంలో తొలి 5 ఎం.ఎల్.డిల మురుగునీటి శుద్ధి కేంద్రాన్ని తిరుపతిలో ఏర్పాటు చేశారు. ఇప్పటికే దిల్లీలో 3 ఎం.ఎల్.డి నిర్వహణ సామర్థ్య గల ప్లాంట్‌ను విజయవంతంగా ఏర్పాటు చేసిన నీర్.. తిరుపతిలో 5 ఎం.ఎల్.డి సామర్థ్యం గల ప్లాంట్‌ను ఏర్పాటు చేయడం విశేషం. ప్రస్తుతం వినాయకసాగర్‌కు 3 ఎంఎల్‌డీ మురుగునీరు మాత్రమే గ్రావిటీ ద్వారా వస్తోంది. 2030 నాటి అవసరాల దృష్ట్యా రూ.10 కోట్ల స్మార్ట్‌సిటీ నిధులతో 50 లక్షల లీటర్లు సామర్థ్యం గల ప్లాంట్‌ను నిర్మించారు. వినాయకసాగర్‌ను అభివృద్ధి చేస్తున్న నేపథ్యంలో శు



ద్ధిచేసిన నీటి ద్వారా పర్యాటక కేంద్రంగా మార్చేందుకు నగరపాలిక ఎస్ఈ మోహన్, ఎంఈ చంద్రశేఖర్, డీఈ విజయ్‌కుమార్ రెడ్డి పర్యవేక్షణలో నీర్ ఇంజినీర్ రామ్మోహన్ పరిజ్ఞానాన్ని అమలులోకి తెచ్చి ప్రయోగాత్మకంగా పరిశీలించి ఫలితాలు రావడంతో ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేశారు. సంప్రదాయ విధానంలో మురుగునీటి నిర్వహణ చెరువులు, నిల్వలు తదితర సహజ విధానంలో నిర్వహిస్తుండగా.. పైథారిడ్ పరిజ్ఞానంతో మురుగునీరు బయటకు కనిపించకుండా శుద్ధి చేసి వివిధ అవసరాలకు వినియోగించుకునేలా చేస్తారు. నగరంలో ఉత్పత్తి అయిన నీటిని సిమెంట్

# ప్రగతి పథంలో దూసుకెళ్తున్న బాన్సువాడ..

బాన్సువాడ, : రాష్ట్ర ప్రభుత్వ సహకారం.. సభాపతి పోచారం శ్రీనివాసరెడ్డి కృషితో బాన్సువాడ పట్టణం అభివృద్ధికి చిరునామాగా మారింది. విద్య, వైద్యంతోపాటు అన్ని రంగాల్లో దూసుకెళ్తూ ఆదర్శంగా నిలుస్తోంది. పోచారం సుమారు రూ.వెయ్యి కోట్ల నిధులు తీసుకురావడంతో సుందర పట్టణంగా రూపుదిద్దుకుంటున్నది. బాన్సువాడ మేజర్ పంచాయతీ నుంచి స్వరాష్ట్రంలో 2018 జనవరిలో మున్సిపాలిటీగా రూపుదిద్దుకున్నది. 2011 జనాభా లెక్కల ప్రకారం పట్టణంలో 32 వేల మంది ఉండగా ప్రస్తుతం 40 వేలకు చేరుకున్నది. పట్టణం సుమారు 16 కిలోమీటర్ల మేర విస్తరించి ఉన్నది. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా పట్టణం కూడా విస్తరిస్తున్నది. రూ. 1.5 కోట్లతో వైకుంఠధామం, రూ. 20 కోట్లతో వంద పడకల మాతాశిశు దవాఖానను నిర్మించారు. దవాఖానలో రూ. 5 కోట్లతో అధునాతన పరికరాలను అందుబాటులోకి తెచ్చారు. క్రీడాకారుల కోసం రూ.రెండు కోట్లతో ప్రొఫెసర్ జయశంకర్ సార్ మినీ స్టేడియాన్ని నిర్మించారు. పట్టణంలో రూ. 2.50 కోట్లతో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. మున్సిపల్ భవనం కోసం ప్రభుత్వం రూ.కోటి నిధులు మంజూరుచేసింది. పట్టణ నడి బొడ్డున ఉన్న కల్కి చెరువును రూ. 6.70 కోట్లతో మినీ ట్యాంక్‌బండ్‌గా మార్చి అందుబాటులోకి తెచ్చారు. కల్కి చెరువు సమీపంలో సుమారు రూ. 4 కోట్లతో మల్టీ జనరేషన్ పార్కు( చిల్డ్రన్ పార్కు) నిర్మాణ పనులు సాగుతున్నాయి. బాన్సువాడకు బీఎస్సీ నర్సింగ్ కళాశాల మంజూరుకాగా, సుమారు రూ. 40 కోట్లతో ఎస్ఆర్ఎన్‌కే ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమీపంలో భవన నిర్మాణ పనులు చురుగ్గా చేపడుతున్నారు. పట్టణంలోని కుల సంఘాల భవనాలు, ఆలయాలు, జనరల్ ఫంక్షన్ హాల్స్, పాఠశాలల్లో అదనపు తరగతి గదులు తదితర పనులకు స్పీకర్ పోచారం స్పెషల్ డెవలప్‌మెంట్ కింద రూ.కోట్ల నిధులు మంజూరు చేయించారు. పట్టణంలోని తాడ్కోల్ శివారులో వెయ్యి డబుల్ బెడ్



రూం ఇండ్లను నిర్మించి అర్హులకు కేటాయించి, గ్రేటర్ కమ్యూనిటీగా తీర్చి దిద్దారు. పట్టణంలోని ప్రాంతాల్లో మరో 1400 ఇండ్లు సొంత స్థలాల్లో నిర్మించుకోవడానికి ప్రభుత్వ బిల్లులు మంజూరు చేసింది. ఒక్క బాన్సువాడ మున్సిపాలిటీ పరిధిలోనే 2,400 డబుల్ బెడ్ రూం ఇండ్లకు ప్రభుత్వం సుమారు రూ. 120 కోట్ల నిధులు కేటాయించడం విశేషం. దీంతో పేద ప్రజలు సొంత ఇండ్లలో సంతోషంగా ఉన్నారు. పట్టణ పరిధిలో కేజీ నుంచి పీజీ వరకు రెసిడెన్షియల్ పాఠశాలలు మొదలుకొని డిగ్రీ,పీజీ వరకు కాలేజీలు ఉన్నాయి. బాన్సువాడలో బీఎస్సీ నర్సింగ్ కళాశాలను ప్రారంభించారు. బాలుర జూనియర్ కళాశాల భవనాన్ని రూ.రెండు కోట్లతో నిర్మించారు. ఇంటర్ కళాశాల(ఉర్దూ మీడియం) భవనాన్ని రూ. 70 లక్షలతో నిర్మించి, ప్రారంభించారు. దీంతో బాన్సువాడ ఎడ్యుకేషన్ హబ్‌గా మారింది. బాన్సువాడ మున్సిపాలిటీకి స్వచ్ఛ సర్వేక్షణ్ (2020 -2021)లో భాగంగా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఇన్నోవేటివ్ ప్రోగ్రాంలో అవార్డు వరించింది. పట్టణం అభివృద్ధి పథంలో దూసుకెళ్లడంతో భూముల ధరలు గతంలో రూ.లక్షల్లో ఉండగా నేడు రూ. కోట్లు పలుకుతున్నాయి.

## కాళేశ్వరం ప్రాజెక్టుతో వాగులకు పునరుజ్జీవం-

# పెరుగుతున్న భూగర్భ జలం

కరీంనగర్, : రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలోని పలు వాగులపై ఇప్పటి వరకు 14 చెక్ డ్యాంలు నిర్మించింది. ఇందులో హుజూరాబాద్ వద్ద చిలుకమ్మ వాగుపై రూ. 95 లక్షలతో, ఇల్లందకుంట మండలంలోని మల్యాల వాగుపై రూ. 82 లక్షలతో, పాతర్లపల్లి వద్ద రూ. 1.24 కోట్లతో, వంతడుపులలో రూ. 45 లక్షలతో స్థానిక వాగులపై చెక్‌డ్యాంలు నిర్మించారు. జమ్మికుంట మండలం విలాసాగర్ వద్ద రూ. 12.77 కోట్లతో, వావిలాల వద్ద రూ. 9.83 కోట్లతో మానే రు వాగుపై నిర్మించారు. ఇక వీణవంక మండలం కోర్కల్ వద్ద రూ. 12.56 కోట్లతో, లక్ష్మక్కపల్లి వద్ద రూ. 2.53 కోట్లతో, పోతిరెడ్డిపల్లి వద్ద రూ. 2.95 కోట్లతో, రామకృష్ణాపూర్ వద్ద రూ. 2.39 కోట్లతో, వీణవంక వద్ద రూ. 1.97 కోట్లతో నిర్మించారు. ఇదే మండలం మల్లారెడ్డిపల్లి, కొండపాక, బ్రాహ్మణపల్లి గ్రామాల వద్ద కొత్తగా మరికొన్ని చెక్ డ్యాం లు నిర్మిస్తున్నారు. కరీంనగర్ మండలం నగునూ ర్, గోపాల్‌పూర్ గ్రామాల మధ్య స్థానిక వాగుపై రూ. 12.79 కోట్లతో చెక్‌డ్యాం కమ్ బ్రిడ్జి నిర్మా ణం పూర్తి చేశారు. ఎలబోతారం, గోపాల్‌పూర్ గ్రామాల మధ్య ఒకటి, ముగ్దుంపూర్ వద్ద ఒకటి, ఇరుకుల్ల, వంతడుపుల గ్రామాల మధ్య మరొక చెక్ డ్యాం పూర్తి చేశారు.మానేరు రివర్ ఫ్రంట్‌లో భాగంగా బొమ్మ కల్, చేగుర్తి మధ్య మరో రెండు చెక్ డ్యాంల నిర్మాణం కోసం ప్రతిపాదించారు. మానకొండూర్ మండలం పరిధిలోని లింగాపూర్, శ్రీనివాస్ నగర్ మధ్య మానేరు వాగుపై రూ. 18.16 కోట్లతో ఒక చెక్‌డ్యాంను నిర్మించారు. ఇదే మండలంలోని ఊటూరు, వేగురుపల్లి మధ్య రూ. 27. 47 కోట్లతో మరో చెక్ డ్యాం నిర్మాణంలో ఉన్నది. ప్రకృతిలో సహజ సిద్ధంగా ఏర్పడిన వాగులు, వంకల్లో ఒకప్పుడు మూడు కాలాలపాటు నీళ్లు పారుతూ కనిపించేవి. ఎన్నో జీవరాసులు వాటిపై ఆధారపడి జీవించేవి. వాగు నీళ్లను రైతులు పొలాలకు మళ్లించి సమృద్ధిగా పంటలు పండించుకునేది. కాలువల ద్వారా చెరువులకు నీళ్ల మళ్లించుకునేది. ప్రధానంగా గోదావరి ఎగువ ప్రాంతంలో పారే జిల్లాలోని



మానేరు, మల్యాల, కల్వల, వీణవంక, చిలుక వాగులు వట్టిపోయి కనిపించేవి. జల వనరులు ఇంకి పోయి ప్రకృతి సమతుల్యత దెబ్బతిన్నది. కాలువ ద్వారా నీటిని పంటలకు తరలించిన రైతులు బోర్లు వేసుకున్నా ఆశించిన నీరు లభించని పరిస్థితి. జిల్లాలో వట్టిపోయిన అనేక వాగులు, వంకలకు రాష్ట్ర ప్రభుత్వం తిరిగి జీవం పోయాలనే సంకల్పంతో చెక్ డ్యాంల నిర్మాణం చేపట్టింది. మానకొండూర్, వీణవంక, జమ్మికుంట మండలాల్లో మానేరు వాగుపై నిర్మించిన చెక్ డ్యాంలలో నిత్యం నీళ్లు కనిపిస్తున్నాయి. హుజూరాబాద్, ఇల్లందకుంట, వీణవంక మండలాల్లో స్థానికంగా ఉన్న వాగులపైనా నిర్మించారు. డ్యాంలు నిర్మించారో ఆయా ప్రాంతాల్లో భూగర్భ జలాలు పెరిగాయి. రైతులు ఏటా రెండు పంటలు సాగు చేసుకుని, మంచి దిగుబడి పొందుతున్నారు కారణంగా పర్యావరణం కూడా అభివృద్ధి చెందుతోం ది. పక్షులు, ఇతర జీవరాశులు చెక్‌డ్యాం సమీపంలో ఆవాసాలు ఏర్పర్చుకుంటున్నాయి. చెక్ డ్యాంల నిర్మాణంలో పర్యావరణంలోనూ మార్పులు కనిపిస్తున్నాయి.

## విస్తరిస్తున్న డ్రోన్ సేద్యం.. కూలీల కొరతతో

# వ్యవసాయంలో కొత్తపుంతలు



హనుమకొండ : వ్యవసాయంలో 20 ఏండ్ల క్రితం వరి కోత మిషన్లను వినియోగించినప్పుడు అనేక మంది పెదవి విరిచారు. ఇప్పుడు వరికోత మిషన్ లేకుండా వరి పంట లేని పరిస్థితి వచ్చింది. అదే విధంగా రెండు, మూడేళ్ల క్రితం వ్యవసాయ రంగంలోకి పురుగుమందుల పిచికారీ కోసం ప్రవేశించిన డ్రోన్ వినియోగం క్రమంగా పెరుగుతూ వస్తున్నది. గతేడాది హనుమకొండ జిల్లాలో ఈ డ్రోన్లు ఒకరిద్దరు రైతుల వద్దే ఉండగా ఇప్పుడు కూలీల కొరతను అధిగమించేందుకు రైతులు డ్రోన్ వైపు ఆసక్తి చూపిస్తున్నారు. దీంతో జిల్లాలో ఇప్పుడు డ్రోన్ల సంఖ్య 11కు చేరింది. అనేక గ్రామాల్లో రైతులు మక్క ఇతర పంటల్లో డ్రోన్ల సహాయంతో పురుగు మందులు పిచికారీ చేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా డ్రోన్ల వినియోగంపై అవగాహన పెంచేందుకు ఇటు ప్రభుత్వంతో పాటు ప్రైవేట్ సంస్థలు కూడా పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి. దీంతో డ్రోన్లు కొను గోలు చేసే వారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతున్నది. కొందరు ఔత్సాహిక దళిత రైతులు కూడా దళితబంధు పథకంలో డ్రోన్లను కొనుగోలు చేసి, కిరాయికి నడుపుతూ ఉపాధి పొందుతున్నారు. డ్రోన్‌ను వినియోగించి పురుగు మందులు పిచికారీ చేయడం వల్ల బహుళ ప్రయోజనాలు కనిపించడంతో దీన్ని వాడేందుకు ఎక్కువగా మొగ్గ చూపుతున్నారు. తక్కువ సమయంలో ఎక్కువ మొత్తంలో ఎకరాలకు డ్రోన్ ద్వారా మందును పిచికారీ చేయవచ్చు. అంతేకాకుండా పురుగు మందు సైతం ఆదా అవుతుంది. డ్రోన్ సాయంతో రోజుకు 16 నుంచి 20 ఎకరాల వరకు పిచికారీ చేయవచ్చు. పెట్టుబడి ఖర్చు కొంత మేర తగ్గుతుంది. కేవలం పురుగుమందు పిచికారీ మాత్రమే కాకుండా పంటలో తెగుళ్లను కూడా డ్రోన్‌లో అమర్చిన ప్రత్యేక కెమెరా గుర్తిస్తుంది. పంట దిగుబడి అంచనాలను కూడా వేసుకోవచ్చు. డ్రోన్‌తో పిచికారీ చేస్తే పురుగు మందు కూడా పంట పొలంలో అంతటా ఒకే రీతిన పడుతుంది. పది మంది రైతులు చేసే పనిని డ్రోన్‌తో చేయవచ్చు. పురుగుమందులను పిచికారీ చేసే సందర్భాల్లో అస్వస్థతకు గురై చనిపోయిన సంఘటనలు అనేకం ఉన్నాయి. ఈ సమస్యకు డ్రోన్‌తో పరిష్కారం దొరుకుతుంది. గతంలో కంటే ఇప్పుడు డ్రోన్లలో అనేక మార్పులు తెచ్చారు. పైలెట్ కంట్రోలర్, రెక్కలు, చార్జర్, బ్యాటరీ సామర్థ్యం, అధునాతన కెమెరాలు, నాజిల్స్, మెమొరీ కార్డులు లేటెస్ట్ వెర్షన్లవి అమర్చుతున్నారు. అంతకు ముందు పొలం సమీపంలో ఉండే ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద బ్యాటరీలను చార్జింగ్ చేసేకునే వారు. ఇప్పుడు మినీ జనరేటర్లను వినియోగిస్తున్నారు. రానున్న రోజుల్లో ప్రభుత్వం కూడా జాతీయ వ్యవసాయ గ్రామీణాభివృద్ధి బ్యాంకు (నాబార్డ్) సహకారంతో ఆగ్రోస్ కేంద్రాల్లో డ్రోన్లను అందుబాటులో ఉంచేందుకు ప్రయత్నిస్తున్నది. ఇదే జరిగితే రైతులకు


# మ్యుటేషన్‌కు ముప్పుతిప్పలు




మహబూబ్‌నగర్ :మ్యుటేషన్ కోసం దరఖాస్తు చేసుకుంటే ఒకపట్టాన జారీ చేయటం లేదు. డీడీ తీయాలంటూ దరఖాస్తుదారుల నుంచి నిబంధనలకు విరుద్ధంగా ఫీజు వసూలు చేస్తున్నారు. ఇటీవల ఓ ప్రైవేటు సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగి తన ఇంటికి మ్యుటేషన్ చేయాలని పురపాలికలోని ఎ-1 సెక్షన్‌ను సంప్రదించి దరఖాస్తు చేసుకున్నారు. 15 ఏళ్ల క్రితం కొనుగోలు చేసిన ఇంటికి సంబంధించి అప్పట్లో రిజిస్ట్రేషన్ చేసుకున్న దస్తావేజు, లింకు డాక్యుమెంట్, తాజా ఇంటి పన్ను రసీదు దరఖాస్తుకు జతచేశారు. వారం గడిచినా మ్యుటేషన్ చేయలేదు. మరోమారు అతడు ఎ-1 సెక్షన్‌లో ఉద్యోగిని కలవగా ఇంకా సమయం పడుతుందని, మళ్లీ రావాలన్నారు. రెండు రోజుల తర్వాత కుమారుడిని పంపించగా రూ. 5వేల వరకు ఖర్చు అవుతుందని మీ నాన్నకు చెప్పు.. ప్రస్తుత మార్కెట్ విలువ ప్రకారం ఇల్లు ఏరియా డిమాండ్ డాక్యు మెంట్ సమర్పించాలని అధికారి సెలవిచ్చారు. ఈ మేరకు రిజిస్ట్రేషన్ దస్తావేజుతో పాటు ప్రస్తుత మార్కెట్ విలువ ప్రకారం డిమాండ్ డాక్యుమెంట్ సమర్పించి రూ. 4వేలు ఇచ్చారు. అయినా మ్యుటేషన్ చేయకపోగా ఇంకా సమయం పడుతుందని, అప్పటి వరకు ఆగాల్సిందేనని అధికారి తేల్చిచెప్పారు. చేసేది లేక దరఖాస్తుదారు ఇంటికి తిరిగొచ్చారు. ఇది ఒక్కరి సమస్య కాదు. మ్యుటేషన్ కోసం పురపాలికకు వస్తున్న వాళ్లందరూ ఇవే ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఫిర్యాదు చేస్తే ఎక్కడ తమ పని ఆగిపోతుందోనన్న ఆందోళనతో ఎ-1 సెక్షన్ అధికారుల తీరును బహిర్గతం చేయడం లేదు. దీంతో మ్యుటేషన్ విభాగం సిబ్బంది వ్యవహారం ఆడిందే ఆట అన్నట్లుగా సాగుతోంది. మ్యుటేషన్‌కు అనవసరం లేని దస్త్రాలని డిమాండ్ చేస్తూ ఇళ్ల యజమానులను ఇబ్బందులకు గురిచేస్తున్నట్లు తెలుస్తోంది. కొత్త పుర పాలక చట్టం ప్రకారం 2021 తర్వాత పాత ఇళ్లను కొనుగోలు చేసిన వ్యక్తులు నేరుగా రిజిస్ట్రేషన్ల శాఖ నుంచి ఆస్తి మార్పిడి చేసుకోవాల్సి ఉంది. 2021కి ముందు కొనుగోలు చేసిన ఆస్తులకు మాత్రం పురపాలక శాఖలోనే మ్యుటేషన్ చేస్తుంటారు. మ్యుటేషన్ కోసం ఇల్లు కొన్నప్పటి రిజిస్ట్రేషన్ దస్తావేజు, లింకు డాక్యుమెంట్, తాజా ఇంటి ఆస్తిపన్ను రసీదు సమర్పిస్తే చాలు. అవసరం అనుకుంటే సెల్ఫ్ అఫిడవిట్ రాసిస్తే ఒకరోజులో పరిశీలించి మ్యుటేషన్ చేయవచ్చు. ఇలా కాకుండా ఇల్లు ఉన్న ప్రస్తుత ఏరియా డిమాండ్ డాక్యుమెంట్ తీసుకురావాలని ఒత్తిడి చేయటం ఎక్కువ ఫీజు పేరుతో భయపెట్టి డబ్బు లాగడానికేనని ఆరోపణలు వస్తున్నాయి. ఇళ్ల మ్యుటేషన్ ఫీజు రిజిస్ట్రేషన్ దస్తావేజులో సూచించిన డబ్బుపై ఆధారపడి ఉంటుంది. రూ. లక్ష నుంచి రూ. 10 లక్షల వరకు విలువ ఉంటే రూ. వెయ్యి, రూ. 10లక్షలు దాటితే రూ. 2వేలు, రూ. 20లక్షలు దాటితే రూ. 3వేలు చెల్లించాలి. ఇక్కడి అధికారులు మాత్రం ఇష్టారాజ్యంగా వసూలు చేస్తున్నారు. ఆరోపణలపై కమిషనర్ ప్రదీప్‌కుమార్ ఇటీవల వివిధ సెక్షన్ల అధికారులను తన ఛాంబర్‌కు పిలిపించుకొని హెచ్చరించారు. తీరు మార్చుకోవాలని, లేకపోతే తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందని హితవు పలికారు. ముఖ్యంగా ఎ-1 సెక్షన్ అధికారులతో పాటు కొందరు ఆర్ఐలను కూడా హెచ్చరించినట్లు తెలిసింది. అయినా అధికారుల్లో మార్పు కనిపించడం లేదు. మ్యుటేషన్ అమలు, ఇళ్లకు నంబర్లు కేటాయించే విషయంలో అధికారులు చేతివాటం ప్రదర్శిస్తూనే ఉన్నారు.

# రూ.9 కోట్లతో వరద కాలువల నిర్మాణం

జనగామ:జనగామ పట్టణంలో వరద, మురుగునీటి సమస్యను అరికట్టేందుకు మరో పథకం ముందుకొచ్చింది. రూ. 9.10 కోట్లతో కొత్తగా వరద కాల్వలను నిర్మించనున్నారు. హైదరాబాద్ ప్రధాన రహదారికి ఇరువైపులా కాల్వలను నిర్మించి మురుగు, వరదనీటిని గార్ల కుంటకు మళ్లించడమే ఈ పథకం లక్ష్యం. రంగప్ప చెరువుకు మత్తడి పడిన ప్రతి సారీ వరద ముప్పు ఏర్పడుతోంది. పట్టణంలోని ప్రధాన రహదారులు, పలు కాలనీలను మురుగు, వరదనీరు ముంచెత్తుతోంది. ప్రధానంగా స్థానిక అంబేద్కర్ చౌరస్తా నుంచి హైదరాబాద్ ప్రధాన రహదారి వెంట ఉన్న కాలనీలు, ప్రధాన రహదారి జలమయమవుతున్నాయి. పదిహేనేళ్ల క్రితం నిర్మించిన బాక్సుటైపు కాల్వలు అనేక చోట్ల పూడుకుపోయాయి. దుకాణదారుల ఆక్రమణలు, మురుగు మట్టిని తొలగించేందుకు, వరద నీటిని తోడేందుకు పలు చోట్ల కల్వర్టులను తవ్వారు. దీంతో వరద, మురుగునీరు నిలిచిపోతోంది. రెండు మార్గాల్లో.. : పట్టణంలో పడమటి నుంచి తూర్పునకు రెండు ప్రధాన మార్గాల్లో పారే మురుగు, వరదనీరు చివరకు నెల్లుట్ల చెరువులోకి చేరుతోంది. దేవీ థియేటర్ నుంచి నెల్లుట్ల చెరువులోకి చేరే నీటిని యశ్వంతాపూర్ వాగులోకి మళ్లించేందుకు రూ. 4 కోట్ల అంచనా వ్యయంతో పనులు చేపట్టారు. రూ. 2కోట్ల విలువైన పనులు జరిగిన తర్వాత ఆ ప్రయత్నాన్ని మధ్యలో విరమించారు. ఇపుడు మరో



కొత్త పథకం ముందుకొచ్చింది. పట్టణంలో మురుగు, వరద నీటి సమస్య పరిష్కారానికి ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి మంత్రి కేటీఆర్‌ను కలిసి ప్రత్యేక నిధులు మంజూరు చేయించారు.మున్సిపల్ ప్రజారోగ్యశాఖ పర్యవేక్షణలో పనులు జరగనున్నాయి. హైదరాబాద్ రోడ్డులోని వోవా హోటల్ నుంచి ఇరువైపులా సెయింట్‌మేరీస్ వరకు, అక్కడి నుంచి గార్లకుంట వరకు ప్రధాన కాల్వలను నిర్మిస్తారు. చౌరస్తా నుంచి రెండు వైపులా బాలాజీనగర్ క్రాస్ రోడ్డు వరకు,అక్కడి నుంచి గార్లకుంట వరకు మరో రెండు కాల్వలు నిర్మిస్తారు. రూ. 5 లక్షల చొప్పున రూ. 15 లక్షలతో ఏడాది క్రితం నిర్మించిన కల్వర్టుల ఉనికి ప్రశ్నార్థకం కానుంది.

# పంచాయతీల్లో అంగళ్ల ఏర్పాటుకు నిధుల కేటాయింపు

నల్గొండ :కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతి పథకానికి అనుసంధానం చేస్తోంది. ఇలా ప్రతి పథకానికి అనుసంధానం చేయడంతో కూలీలకు చేతినిండా పని లభించే అవకాశం కల్గుతుంది. ఇప్పటికే వ్యవసాయం, హరితహారం, మిషన్ కాకతీయ, రోడ్ల నిర్మాణం, పశువుల పాకలు, ఫాం పాండ్లు, చెత్త డంపింగ్ యార్డులు, పంచాయతీ భవనాలు, శౌచాలయాలు, వైకుంఠధామాలు.. ఇలా పలు రకాల ప్రయోజనం కలిగే సౌకర్యాల కల్పనకు అవకాశం కల్పిస్తుంది. తాజాగా మార్కెట్ సౌకర్యాలు కల్పించాలని సంత ఏర్పాటుకు పచ్చ జెండా ఊపింది. ఈ మేరకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి. గ్రామాల్లో సంతలు (అంగళ్లు) నిర్వహించుకునేందుకు గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద షెడ్లు నిర్మించుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించింది. స్థానికుల అవసరాలు తీర్చడంలో భాగంగా పండ్లు, కూరగాయలు, తినుబండారాలు, సామగ్రి తదితర వాటిని విక్రయించుకునేందుకు వసతులు కల్పించనుంది. గ్రామ పంచాయతీలు, ప్రజాప్రతినిధులు, దాతలు చొరవ తీసుకుంటే త్వరగా అంగళ్ల నిర్వహణకు అనువైన ఏర్పాట్లు చేసుకోవచ్చు. అవసరమైన మౌలిక వసతులకు రెండు కేటగిరిలో కల్పించుకునేలా ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. 20 గదులు, 30 గదుల విస్తీర్ణంలో అభివృద్ధి చేసుకునేలా అవకాశం ఇచ్చారు. గ్రామ జనాభా, స్థలం, నిధుల లభ్యత తదితర వాటిని పరిగణనలోకి తీసుకుని గ్రామపంచాయతీలే ఈ నిర్ణయాన్ని తీసుకోవాల్సి ఉంటుంది. 30 గదులకు రూ. 15 లక్షలు, 20 గదులకు రూ. 12.50 లక్షలు కేటాయించనున్నారు. వీటిని ఫ్లాట్‌ఫాం, నీటి వసతి,



మూత్రశాలలు, డ్రైనేజీలు, పార్కింగ్ స్థలం అభివృద్ధి కోసం ఖర్చు చేయాల్సి ఉంటుంది. అంగళ్ల నిర్వహణ ద్వారా గ్రామ పంచాయతీలు ఆదాయాన్ని కూడా పెంపొందించుకోవచ్చు. వేలం పాట స్థలం కేటాయింపు లేదా అంగళ్లలో విక్రయించేవారి నుంచి పన్నులు కూడా వసూలు చేసుకోవచ్చు. ఉమ్మడి జిల్లాలో 1740 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. పెద్ద గ్రామ పంచాయతీలు 710. చిన్నవి 1030 ఉన్నాయి. పెద్ద పంచాయతీల్లో సుమారుగా 21 సంతలు ఉండగా ..మరో 18 పంచాయతీల్లో తైబజార్లు, దుకాణ సముదాయం కలిగి ఉన్నాయి. మిగతా గ్రామ పంచాయతీల్లో సంతలు లేవని అధికారులు వెల్లడించారు. ఊరూరా మార్కెట్ సౌకర్యం కల్పించాలని నిర్ణయం తీసుకోవడం వల్ల ఇక సంతలు లేని వాటిల్లో నెలకొల్పేందుకు చక్కటి అవకాశం దక్కింది. ఊరూరా సంతలు ఏర్పాటు వల్ల తాజా కూరగాయలు కొనుగోలు చేసుకోవడంతో పాటు సమయం, కాలం కలిసి రానుంది. పంచాయతీలకు ఆదాయం సమకూరనుంది.

# విద్యార్థులకు ఆయుష్ కిట్లు




ఆలేరు: చిన్నచిన్న రుగ్మతలకు ఎంతో ప్రభావం చూపే మందుల వాడకాన్ని క్రమేపి తగ్గించాలని, అందు బాటులో ఉన్న దినుసుల వినియోగంతో రోగనిరోధక శక్తి పెరుగుతుందని, వీటి గురించి వివరించేందుకు పాఠశాల విద్యార్థులే శక్తివంతమైన ప్రచార మాధ్యమమని చాటిన పర్యావరణ ఉద్యమకారుడు సుందర్‌లాల్ బహుగుణ చెప్పిన మాటలను ఆచరణలో పెట్టేందుకు ప్రభుత్వం తొలి అడుగు వేస్తోంది. ప్రస్తుతం చలామణిలో ఉన్న మందులతో ఎంతోకొంత దుష్ప్రభావం ఉంటూ ఇతర అవయవాలపై ప్రభావం చూపుతుందని.. దీంతో బాల్యం నుంచే రోగ నిరోధక శక్తి తగ్గుతుందని వైద్య నిపుణులు తరచూ చెబు తుంటారు. ఈ భావన పాఠశాల విద్యార్థులకు కల్పించాలని.. ఇదే క్రమంలో ఆయుష్ కిట్లు అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. తొమ్మిది, పది తరగతుల విద్యార్థులకు ప్రభుత్వ ఆరోగ్య మంత్రిత్వశాఖ ఆయుష్ విభాగం మందుల కిట్లను అందించాలని నిర్ణయించింది. ఒకే గొడుగు కింద పనిచేస్తున్నాయి. విద్యార్థులు ఎదిగే వయసులో ప్రధానంగా 9,10 తరగతులు చదివే వయస్సు ఎంతో కీలకమైందని..ఈ తరుణంలో విద్యార్థుల్లో రోగ నిరోధక శక్తి పెరగడంతో పాటు ధారణశక్తి, చిన్నాచితక రుగ్మతలకు అందుబాటులోని దినుసులతో ఉపశమనం పొందే నివారణో పాయాలను, వినియోగించుకునేలా అవగాహన కల్పించడంతో పాటు ముందే తయారు చేసిన మందుల కిట్లను పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి.

# ప్రణాళిక లోపం.. ప్రయాణికులకు శాపం

ఆదిలాబాద్ : జాతీయ రహదారి విస్తరణ సందర్భంగా జాతీయ రహదారుల అధీకృత సంస్థ రోడ్డును ప్రణాళికాబద్ధంగా నిర్మించకపోవటం వాహనదారులకు శాపంగా మారింది. పలుచోట్ల సాంకేతిక అంశాలను విస్మరించి గుత్తేదారు ఇష్టారాజ్యంగా నిర్మాణ పనులు చేయటంతో ఆయా చోట్ల తరచూ ప్రమాదాలు చోటు చేసుకొని పదుల సంఖ్యలో ప్రయాణికుల ప్రాణాలు గాలిలో కలుస్తున్నాయి. అవసరమైన చోట పీయూపీ/వీయూపీలు, సర్వీసు రహదారులు నిర్మించకపోవటం ఈ దుర్ఘటనలకు కారణమవుతోంది. జిల్లాలో ఎన్‌హెచ్‌ఏఐ 44వ జాతీయ రహదారి నేరడిగొండ మండలంలోని ఆరెపల్లి నుంచి జైనథ్ మండలం డొల్లార వరకు ఉంది. రహదారి నిర్మాణంలో పలు చోట్ల సాంకేతిక లోపాలతో ప్రమాదాల దారిగా మారింది.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**